తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శనివారం

05 సెప్టెంబర్ 2026

Follow :

## కిడ్నీ మార్పిడి చికిత్సకు రూ.5 లక్షల ఎల్.ఓ.సీ

### అందజేసిన డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్



**ఎర్రవల్లి (జనంసాక్షి) :** అలంపూర్ నియోజక వర్గంలోని ఎర్రవల్లి మండలం, ఎర్రవల్లి గ్రామానికి చెందిన యం.భగవాన్ జి రావు కుమారుడు యం.ఉదయ్ సాయి ఇటీవల హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. వైద్య చికిత్సకు అయ్యే ఖర్చుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ పత్రాన్ని మంజూరు చేసింది. ఎల్.ఓ.సీ పత్రాన్ని అలంపూర్ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ బాధిత కుటుంబానికి అందజేశారు.డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అంటే పేద, సామాన్య ప్రజలకు అండగా నిలవడమే లక్ష్యమన్నారు. తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలు వైద్య ఖర్చుల భారం వల్ల ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వైద్య సహాయాన్ని అందిస్తోందని తెలిపారు.ప్రభుత్వం అందించిన రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీతో తమ కుమా రుడి వైద్య చికిత్సకు ఎంతో ఊరట లభించిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. తమ కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ డాక్టర్. ఎస్.ఏ.సంపత్ కుమార్ ఉదయ్ సాయి పూర్తి ఆరోగ్యంతో కోలుకునే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందించేం దుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. వైద్య చికిత్సకు సంబంధించి భవిష్యత్తులో కూడా ఏవైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## చలో హైదరాబాదును విజయవంతం చేయాలి

### ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జేఏసీ చైర్మన్ గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) సెప్టెంబర్ 04 :** రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 10వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సిద్దిపేట జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ సన్నాక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమడ్ల విక్రంరెడ్డి మాట్లాడుతూ.. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇది మన కోసం మన భవిష్యత్తు కోసం మన పిల్లల కోసం చేస్తున్న పోరాటం అని సిద్దిపేట జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి రావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే పెద్ద గొప్పగా చెప్పుకున్నటువంటి పరిస్థితికి నేడు ఉద్యోగులను తీసుకొచ్చారని ఇది ఏమాత్రం సమంజసం, ఆమోదయోగ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకోవడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలే అయినా దేశవ్యాప్తంగా ఎంతో కీర్తి ప్రతిష్టలతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఎన్నో అవార్డులు రివార్డులను సొంతం చేసుకున్నటువంటి ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఇందులో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని రాష్ట్ర ఆదాయం పెరగడంలో ఉద్యోగులు అహర్నిశలు పనిచేస్తున్నారని రాష్ట్ర ఆదాయంతో ఉద్యోగుల యొక్క సమంజసమైన కోరికలను ముడి పెట్టవద్దని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులకు ఉన్నటువంటి బంధం పేగు బంధం అని ఉద్యోగుల యొక్క కోర్కెలు న్యాయబద్ధమైన అని ఉద్యోగుల యొక్క ఏ ప్రయోజనాలైనా కూడా ఆర్థిక అంశాలతో ముడి పెట్టవద్దని ఇది ఎప్పటికీ అన్నదమ్ముల అనుబంధం అని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులను కడుపులో పెట్టి చూసుకుంటే ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు తిరుగుండదని ఈనెల 10 లోపు ఉద్యోగుల యొక్క సమస్యలన్నీ తీర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని ఈ పదిలోపు సమస్యలు తీరిస్తే అభినందన సభగా చేస్తామని రాబోయే కాలంలో ప్రభుత్వానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా పనిచేసే మంచి పేరు తీసుకొచ్చి బాధ్యత కూడా ఉద్యోగులుగా మేము తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు పోరం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## పదేళ్ల మీ పాలనకు, మూడేండ్ల మా పాలనకు బహిరంగ చర్చకు సిద్ధమా?

### వెయ్యి రోజుల ప్రజాపాలనను చూసి గులాబీ నేతలకు గుబులు : బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకుల సవాల్



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 :** పదేళ్ల మీ పాలనకు, మూడేండ్ల మా పాలనకు బహిరంగ చర్చకు సిద్ధమా? అని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. శుక్రవారం కొమ్మూరి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. వెయ్యి రోజుల ప్రజాపాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక గులాబీ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు.గులాబీ పార్టీ నాయకులారా.. ఖబడ్దార్! ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధపు ప్రచారాలతో వాస్తవాలను కప్పిపుచ్చలేరని హెచ్చరించారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారో చెప్పకుండా, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై విమర్శలు చేయడం మీ అసహనానికి నిదర్శనమన్నారు. మీ పదేళ్ల పాలనకు.. మా మూడు సంవత్సరాల పాలనను పక్కపక్కన పెట్టి ప్రజల ముందే లెక్కలు తేల్చుకుందాం. అభివృద్ధిపై బహిరంగ చర్చకు మేము సిద్ధం.. మీరు సిద్ధమా? అని గులాబీ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన అనేక రంగాలకు కొత్త ఊపునిస్తున్నామని పేర్కొన్నారు.అసత్య ప్రచారాలు, సోషల్ మీడియా పోస్టులు, రాజకీయ ఆరోపణలతో ప్రజల కళ్లను కప్పలేరు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో.. ఎవరి పాలనలో ప్రజలకు మేలు జరిగిందో ప్రజలకు స్పష్టంగా తెలుసు.గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో అభివృద్ధిపై నిజంగా నమ్మకం ఉంటే గులాబీ పార్టీ నాయకులు ప్రజల ముందుకు బహిరంగ చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చేర్యాల మండల పట్టణ అధ్యక్షులు మంజె మల్లేశం, దాసరి శ్రీకాంత్, మద్దూరు మండల అధ్యక్షుడు మారేళ్ల భాస్కర్ రెడ్డి, ధూల్మిట్ట మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, సిద్దిపేట జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు పూర్మ ఆగంరెడ్డి, స్పోక్స్ పర్సన్ కాటం సంజీవయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి,కౌన్సిలర్లు పోతుగంటి ప్రసాద్, వెలుగల దుర్గయ్య, ఎండీ ఖాజా, సర్పంచులు కొమ్మురవి, లింగంపల్లి చంద్రశేఖర్, కొలుపుల యాదగిరి, ఫాల్తీయ రమేష్, బాధవత్ శ్రీనివాస్, పర్వతం చెంద్రయ్య, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ తాటికొండ సదానందం, చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి మంతపురి భూబయ్య గౌడ్, చేర్యాల మండల కార్యదర్శి కొలుపుల రాజేష్ పాల్గొన్నారు.

## పద్మశాలి కళ్యాణ మండపం ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ




**నారాయణపేట (జనంసాక్షి) :** నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్ లో వెలిసిన శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో పట్టణ పద్మశాలి పద్మశాలి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన పద్మశాలి కళ్యాణ మండపాని కి ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరై భక్త మార్కండేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం కళ్యాణ కళ్యాణ మండపానికి రిబ్బన్ కట్ చేసి, పూజలు చేశారు. అనంతరం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు క్యాతాన్ రఘునాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కళ్యాణ మండపం చాలా బాగుంది అన్నారు. అందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే మాజీ రాజ్యసభ సభ్యులు రామచందర్ అప్పట్లో కళ్యాణ మండపానికి కృషి చేశారని గుర్తు చేశారు. నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి సమస్యలు ఉన్న పరిష్కారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పుర చైర్పర్సన్ కొండ శ్వేతా యాదవ్, వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ మంజుల రాఘవేందర్, కౌన్సిలర్లు సత్య రఘుపాల్ రెడ్డి, అరుణ మనోహర్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కొత్త కాపు రతంగ్ పాండు రెడ్డి, పగుడాకుల శ్రీనివాసులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు అధ్యక్షులు క్యాతాన్ రఘునాథ్, కార్యదర్శి తిలక్, కోశాధికారి కర్లీ నరసింహులు, ఉపాధ్యక్షులు సంబారి శ్రీనివాస్, అక్క లక్ష్మణ్ చేనేత కార్మికులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## చేతికి అందేలా వేలాడుతున్న విద్యుత్ తీగలు

### ప్రమాదాల నుండి కాపాడాలని రైతు వేడుకోలు



చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 : చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఐకేపీ కొనుగోలు కేంద్రంలో విద్యుత్ తీగలు చేతికందేలా వేలాడుతూ ప్రమాదానికి నిలయం గా మారాయని స్థానిక రైతు కంతుల నర్సయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వడ్ల కొనుగోలు కేంద్రానికి నిత్యం ట్రాక్టర్లు, లారీలు వస్తుంటాయని ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి మధ్యలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

## గీతా స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు



తూప్రాన్ సెప్టెంబర్ 4(జనం సాక్షి):తూప్రాన్ గీతా స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.చిన్నారులు గోపికా కృష్ణుల వేషధారణలో అలరించారు.బాలకృష్ణులు అత్యంత ఉత్సాహంగా ఉట్టికొట్టి ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ అరుణ వేడుకల విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పి. ఉష, కరస్పాండెంట్ పి. రామాంజనేయులు, డైరెక్టర్స్ రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్తా, భరత్, డాక్టర్ మౌనిక ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 24 గంటల త్రీ-ఫేజ్ కరెంటు 10 గంటలకు కుదింపు

### పంటలు ఎండిపోతున్నా పట్టించుకోని అధికారులు, పాలకులు

### రైతుల ఆవేదన



చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 : గత ఐదేళ్ల క్రితం వరకు రైతులకు 24 గంటల పాటు త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా అయ్యేది. ప్రస్తుతం దానిని క్రమక్రమంగా 10 గంటలకు కుదించడంతో బోరు బావుల నుంచి నీళ్లు పారక పంట పొలాలు ఎండిపోతున్నా యని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వరి, పత్తి పంటలు నీటి కొరతతో ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఇచ్చే 10 గంటల విద్యుత్ లో కూడా తరచూ ఎల్ సీలు (లైన్ క్లియరెన్స్) తీసుకోవడం. లో వోల్టేజీ సమస్యలతో సరిపడా విద్యుత్ అందక తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోర్లలో నీటి మట్టం పడిపోవడంతో 10 గంటల కరెంటు సరిపోవడం లేదని, పంటలకు నీరు పెట్టే సమయంలో కరెంటు లేకపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని కనీసం 15 గంటల పాటు త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు




చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 : శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్క రించుకొని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చేర్యాల బ్రాంచ్‌లో గురువారం ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భ ంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలతో ఆకట్టుకు న్నారు.విద్యార్థులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలు, బాల్య ఘట్టాలు, గోకుల వాతావరణాన్ని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో పాఠశాల, డీన్, ప్రైమరీ ఇంచార్జి, పిపి ఇంచార్జి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వనపర్తికి మంత్రి సీతక్క రాక

## రూ.69 కోట్ల హెచ్ ఏ ఎం రోడ్ల పనులకు పైలాన్ ఆవిష్కరణ

వనపర్తి బ్యూరో సెప్టెంబర్4 జనంసాక్షి:పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క శనివారం వనపర్తిలో పర్యటించనున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో హెచ్ఎంఏ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) ప్రాజెక్టులో భాగంగా రూ.69 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రహదారి పనులకు సంబంధించిన పైలాన్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి తదితరులు హాజరుకానున్నారు. సెప్టెంబర్ 5న మధ్యాహ్నం 2 గంటలకు వనపర్తి క్యాంపు కార్యాలయం వద్ద కార్యక్రమం ప్రారంభం కానుంది.మంత్రి సీతక్కకు కొల్లాపూర్ నుంచి వనపర్తికి వచ్చే మార్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకనున్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా, గాంధీచౌక్ మీదుగా చిట్యాల రోడ్డులో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమానికి ర్యాలీగా చేరుకోనున్నారు. పైలాన్ ఆవిష్కరణ అనంతరం ర్యాలీగా రాజీవ్ చౌరస్తా చేరుకుని కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజా పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డు ప్రతినిధులు, పీసీసీ సభ్యులు, సింగిల్ విండో అధ్యక్షులు, సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అనుబంధ సంఘాల నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొననున్నారు.



# కాంగ్రెస్ పాలనలో 50 ఏళ్ల మహిళలకూ రక్షణ కరవు

## బిఆర్ఎస్ నాయకురాలు చిట్టెం సుచరిత



మక్తల్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు చిట్టెం సుచరిత రాంమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల ఆగస్టు 27న మక్తల్ పట్టణంలో అత్యాచారానికి గురైన 50 ఏళ్ల బాధిత మహిళను శుక్రవారం ఆమె స్వయంగా పరామర్శించి, ధైర్యం చెప్పారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చిట్టెం సుచరిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత ఉమ్మడి జిల్లా, స్థానిక మంత్రి నియోజకవర్గంలోనే మహిళలపై ఇలాంటి అఘాయిత్యాలు జరగడం రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని మండిపడ్డారు. పట్టణంలో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి నేరాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తక్షణమే స్పందించి యువతకు కౌన్సిలింగ్, అవగాహన సదస్సులు నిర్వహించి మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.గతంలో కేసీఆర్ పాలనలో మహిళల జోలికి వస్తే దుర్మార్గులను ఎన్‌కౌంటర్ చేసిన చరిత్ర ఉందని, అలాంటి కఠిన చర్యలు దేశ చరిత్రలోనే కేసీఆర్ ప్రభుత్వంలోనే సాధ్యమయ్యాయని ఆమె గుర్తుచేశారు. ఈ ఘోర ఘటనలో బాధితురాలిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, తక్షణమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మహిళా నాయకురాలు, ఎర్నన్‌పల్లి సర్పంచ్ సంధ్యారాణి, మంజుల, జుట్ల సంగీత, రాగుల అరుణ, సత్యమ్మ, శివలీలలతో పాటు పలువురు స్థానిక సర్పంచులు, ముఖ్య బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మద్దూరులో అభివృద్ధి పనులను పరిశీలించిన సిఎం రేవంత్ రెడ్డి

## పనులు వేగవంతం చేయాలని అధికారుల కు ఆదేశం



నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 4 (జనం సాక్షి):నారాయణపేట జిల్లా కొడం గల్ నియోజక వర్గంలోని మద్దూరు మండల కేంద్రం లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించా రు.మద్దూరుకు చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ ప్రియాంక హెలిప్యా డ్ వద్ద పుష్పగుచ్ఛం అంద జేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సంద ర్భంగా కళాశాల భవన నిర్మాణ నమూనా చిత్రప టాన్ని పరిశీలించిన ముఖ్య మంత్రి, భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం, నిర్మా ణ విస్తీర్ణం, తరగతి గదు లు, ప్రయోగశాలలు తదిత ర వివరాలను అధికారు లను అడిగి తెలుసుకున్నా రు.మొత్తం 4 ఎకరాల స్థలంలోని 13,670 చద రపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తుల భవ నాన్ని నిర్మిస్తున్నట్లు ఈడబ్ల్యూఐడీసీ ఎం.డీ. గణపతిరెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం భవనం లోపల జరుగుతు న్న నిర్మాణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించా రు.కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయించాలని, అది పట్టా భూమి అయితే కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణం, ప్రహరీ నిర్మాణా నికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకకు ముఖ్యమంత్రి సూచించారు.వచ్చే మార్చి నెలలోపు కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్స రంలో విద్యార్థులకు అందు బాటులోకి తీసుకురావా లని ముఖ్యమంత్రి అధి కారులను ఆదేశించారు. మద్దూరు ప్రాంతంలో చేప డుతున్న అన్ని అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమా ణాలతో, నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని సూచించారు.గురుకుల బాలికల పాఠశాల నిర్మాణ పనుల పరిశీలనప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనుల పరి శీలన అనంతరం ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి రోడ్డు మార్గంలో చింతల్ దిన్నె వైపు కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశా ల నిర్మాణ పనులను పరిశీ లించారు.నిర్మాణ పనుల ను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా వేగవం తంగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ ప్రతి పదవద్దని సూచించా రు. పనులు నిర్దేశిత ప్రమా ణాలకు అనుగుణంగా లేకపోతే బాధ్యులపై చర్య లు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు.కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయించాలని, అది పట్టా భూమి అయితే కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణం, ప్రహరీ నిర్మాణా నికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకకు ముఖ్యమంత్రి సూచించారు.వచ్చే మార్చి నెలలోపు కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్స రంలో విద్యార్థులకు అందు బాటులోకి తీసుకురావా లని ముఖ్యమంత్రి అధి కారులను ఆదేశించారు. అయితే గురుకుల పాఠశాల నిర్మా ణానికి స్థలం ఇచ్చిన దాత లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించా రు. ముఖ్యమంత్రి మద్దూ రుకు చేరుకున్న సందర్భం గా పట్టణంలో అభిమాను లు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగ తం పలికారు.ఈ కార్యక్ర మంలో ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్, తాండూర్ ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి, కడ ప్రత్యేక అధి కారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, మద్దూరు మున్సిపల్ చైర్ పర్సన్ సరస్వతీ, మద్దూరు మాజీ జెడ్పీటీసీ రఘుప తిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సిములు, వీరేశ్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతిని ధులు, సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్



**నాగల్గిద్ద సెప్టెంబర్ 04 (జనం సాక్షి )** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కర్ జన్మదిన వేడుకలను నారాయణఖేడ్‌లో ఘనంగా నిర్వహించారు. నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ స్వగృహంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.జన్మదిన వేడుకల్లో భాగంగా ముందుగా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ స్వగృహంలో పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి రాకేష్ షెట్కర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చరవాణి ద్వారా కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ పార్టీ బలోపేతానికి రాకేష్ షెట్కర్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మేటి పురంజన్, మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, లక్ష్మణ్, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జ్ఞాన్ రెడ్డి, మానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు, పిఏసియస్ చైర్మన్ శ్రీకాంత్,మాజీ మండల అధ్యక్షులు తాహిర్ అలీ,మాణిక్ రావు పటేల్, సర్పంచులు సంగమేశ్ పటేల్, చెన్ను పటేల్, శ్రీశైలం, రమేశ్, మారుతి పటేల్, విఠల్ రెడ్డి, పండరి, శివరాజ్, సుభాష్ చంద్రబోస్, నగేశ్, మాజీ సర్పంచ్ గంగయ్యాస్వామి, పెద్ద శంకరంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను గౌడ్,ఉపసర్పంచులు బస్వరాజ్, అనిల్, సాయి చరణ్, సాయి దిగ్వల్, దత్తు రెడ్డి, భూపాల్, విరేష్, కొండల్ రెడ్డి, మారుతి, సంజీవ్ పటేల్, అశోక్ రెడ్డి, జనార్ధన్, చందు పటేల్, నగేశ్, సురేశ్ నాయక్, జగన్, శేఖర్ రెడ్డి, ఏక్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**పెద్దశంకరంపేట సెప్టెంబర్ 4. (జనంసాక్షి)**శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దశంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశుమందిర్, సంస్కార్ విద్యాలయంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ప్రాంగణాలు చిన్నారుల సందడితో పండుగ శోభను సంతరించుకున్నాయి.వేడుకల్లో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకుని శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింబించేలా ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.సంస్కార్ విద్యాలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ తులాభారం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రబంధకారిణి సభ్యుల చేతుల మీదుగా చిన్నారులు ఉట్టి కొట్టారు. ఉట్టి కొట్టేందుకు చిన్నారులు పోటీపడటంతో కార్యక్రమ ప్రాంగణంలో సందడి నెలకొంది. చిన్నారులను ప్రోత్సహిస్తూ తల్లిదండ్రులు, మహిళలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణం నెలకొంది. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మహిళలు, చిన్నారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# విద్య,వైద్యం,ఉపాధి హక్కుల కోసం సమరశీల పోరాటాలకు యువత సిద్ధం కావాలి

## మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు గౌడ్




**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**రాజ్యాంగం కల్పించిన విద్య, వైద్యం, ఉపాధి హక్కుల పరిరక్షణ కోసం యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. మధు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో నిర్వహించనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార ఉద్యమంలో భాగంగా శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం కామ్రేడ్ లక్ష్మణాచారి కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వాలు తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిష్కరించి విద్యను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పెరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మధు గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయడంతో పాటు నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న యువతకు న్యాయం జరిగేలా ఉద్యోగ నోటిఫికేషన్లు క్రమం తప్పకుండా విడుదల చేసి నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని అన్నారు.యువత సమస్యలను విస్మరిస్తే భవిష్యత్తులో మరింత పెద్ద ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.యువత తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని, యాదగిరిగుట్టలో జరగనున్న ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మధు గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బాల పీరు, శేఖర్, వంకేశ్వరం శ్రీనివాసులు, ఆంజనేయులు, రామస్వామి, శివ, మల్లేష్, భార్గవచారి, సత్యం, గోపిచారి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణస్వామి ముదిరాజ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## జడ్చర్ల ముదిరాజ్ సంఘం



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ మాజీ మేయర్, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని పూలే, అంబేద్కర్ చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ నగర సమగ్ర అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృష్ణస్వామి ముదిరాజ్ చేసిన సేవలు అతులితమని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చూపిన పోరాట పటిమ, సామాజిక సమానత్వం కోసం పడిన తపన నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. హైదరాబాద్ మేయర్‌గా ఆయన అందించిన విశిష్ట పాలన, తీసుకువచ్చిన సామాజిక సంస్కరణలు చిరస్మరణీయమని గుర్తుచేశారు. ఆయన వేసిన బాటలో నడుస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని వక్తలు అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, మహిళా నాయకురాలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు లేని గ్రామం ఉండకూడదన్నదే లక్ష్యం కాంగ్రెస్ నేతలు



**మక్తల్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** నియోజకవర్గంలో రోడ్డు లేని గ్రామం ఉండకూడదన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి పల్లెకు బీటీ రోడ్డు వేసిన తర్వాతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మత్తు వదలండి నిజం తెలుసుకోండి పేరిట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గుర్లపల్లి రోడ్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనుల వద్ద నాయకులు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా మత్తు వదిలి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధిని చూడాలని హితవు పలికారు. ఇటీవల మంత్రి సీతక్క చేతుల మీదుగా రూ.173 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. అలాగే మూడు మున్సిపాలిటీల్లో రూ.25 కోట్లతో సీసీ రోడ్ల పనులు సాగుతున్నాయని, మరో రూ.100 కోట్ల నిధుల కోసం మంత్రి శ్రీహరి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హనుమంతు, సీనియర్ నాయకులు కట్ట సురేష్ గుప్తా, టౌన్ అధ్యక్షుడు అల్వూరి రవికుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి భాస్కర్, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాడి కేసులో నిందితుడికి రిమాండ్ విధించిన కోర్టు



**వీపనగండ్ల సెప్టెంబర్ 4 (జనం సాక్షి )**వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన పిజ్జా జగదీష్ పైన జరిగిన దాడి కేసులో బిజ్జా శివరాజ్ కు రిమాండ్ విధించినట్లు స్థానిక ఎస్సై జె.నరేష్ కుమార్ అన్నారు.స్థానిక ఎస్ఐ వివరాల ప్రకారం కుటుంబ విషయంలో పాతగొడవలు మనసు లో పెట్టుకొని గొడ్డలితో బిజ్జ జగదీష్ పై దాడిచేసి కొట్టగా బిజ్జ జగదీష్ కు తలకు గాయం అయ్యిందని ఫిర్యాదుదారుడు తెలిపినట్లు అన్నారు.బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు అయిన బిజ్జ శివరాజు ను అరెస్ట్ చేసి కోర్ట్ నందు హాజరు పరుచగా జడ్జి నిందితునికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.

# హిందువుల ఐక్యతకు కృషి చేద్దాం

## ఆర్యసమాజ్ సార్వదేశి ప్రతినిధి విఠల్ రావు



**నారాయణపేట సెప్టెంబర్ 4(జనం సాక్షి):**విశ్వహిందూ పరిషత్ 63 వ ఆవిర్భావ దినోత్సవం నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనం గా నిర్వహించారు. చౌక్ బజార్లో శ్రీకృష్ణుని పటానికి పూజలు నిర్వహించి కేసరి పథకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్య సమాజ్ సార్వదేశి ఆర్య ప్రతినిది విఠల్ రావు జెండా ఆవిష్క రణ చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజు ల్లో హిందూ సమాజం ఐక్యమత్యం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.హిందువాంస్థలూ హిందువుల ఐక్యత కోసం కృషి చేయాలని కోరారు.గోవును జాతీయ జంతు వుగా ప్రకటించాలని ఆయ న డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, విశ్వహిం దూ పరిషత్ నగర అధ్య క్షుడు మురళి బట్టడ్, నగర కార్యదర్శి ప్రవీణ్ కడదాస్, ఉత్సవ సమితి అధ్యక్షుడు భీమ్ ఛందర్ గౌడ్, రవి కుమార్ గౌడ్ ,ఉమాదేవి శ్రవణ్ ,సందీప్ ,కౌన్సిలర్ల ప్రభాకర్ ,రాము సతీష్ కృష్ణ నీరటి వెంకటేష్ ఆకాష్ అనిల్ బాలు చక్రి బస్తీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ ఎమ్మార్పీఎస్‌లో తిరుగుబాటు

## నూతన కమిటీ బహిష్కరణ



**మల్దకల్,సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**మండల కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశంలో విభేదాలు చోటుచేసుకున్నాయి. శుక్రవారంజిల్లా ఇన్‌చార్జి బుర్రి సతీష్ మాదిగ నూతన మండల అధ్యక్షుడిగా రమేష్‌ను ప్రకటించడాన్ని అధ్యక్ష పదవి పోటీదారు బిజ్వారం తిరుమలేష్ వర్గం వ్యతిరేకించి బహిష్కరించారు.గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకుల అభిప్రాయాలను తీసుకోకుండా ఏకపక్షంగా కమిటీని ప్రకటించారని తిరుమలేష్ వర్గం ఆరోపించింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో 20 ఏళ్లకు పైగా పనిచేస్తున్న తనతో పాటు సీనియర్ నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం సరికాదని బిజ్వారం తిరుమలేష్ అన్నారు.ఈ నేపథ్యంలో నూతన మండల కమిటీని పూర్తిగా బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.జిల్లా ఇన్‌చార్జి బుర్రి సతీష్ మాదిగ వ్యవహారశైలిపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తిరుమలేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మన్నతో పాటు నీలిపల్లి కిషోర్, పాల్వాయి రంజిత్ కుమార్,సోమన్న,శ్యామ్ రాజ్,మహేష్,కందికట్టే గోకరన్న,దేవసహాయం, రాజవర్ధన్,స్వామీదాస్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# లోకపల్లి లక్ష్మమ్మను దర్శించుకున్న

## బిజెపి రాష్ట్ర నేత రతంగ్



**నారాయణపేటసెప్టెంబర్ 4(జనంసాక్షి):**శ్రావణ శుక్రవారం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి దంపతులు,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధ న్ రెడ్డి లోకపల్లి లక్ష్మమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రతంగ్ పాండురెడ్డి దంపతులను ఆలయ కమిటీ ఉపాధ్య క్షుడు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ శాలు వాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ పిల్లి నర్సింలు, లప్ప అశోక్,కన్నా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను బి ఆర్ ఎస్ హామీలతో మోసం చేసింది

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తే సహించం

## కల్వకుర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డా



**కల్వకుర్తి,సెప్టెంబరు 04, (జనంసాక్షి):**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుఐత పాగ సంతోష్‌కుమార్ తీవ్రంగాఖండించారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు.పది హామీలు.. ప్రజలకు మోసాలేదళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేశారని, ఇంటికో ఉద్యోగం పేరుతో నిరుద్యోగులను మభ్యపెట్టారని ఐతపాగ సంతోష్‌కుమార్ అన్నారు.కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, పేదలకు రెండు పడక గదుల ఇళ్లు, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ముస్లింలు,గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు,నిరుద్యోగులకు రూ.3,016 భృతి ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారని ఆరోపించారు.కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల దోపిడీ జరిగిందని,ధరణి పేరుతో భూముల దందా సాగిందని,పేదల భూములు కబ్జాలకు గురయ్యాయని ఆరోపించారు. ఫార్మా నగరం, ఉద్యోగాల పేరుతో యువత జీవితాలతో ఆటలాడుకున్నారని మండిపడ్డారు.తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారుకేసీఆర్ కుటుంబ పాలనలో తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని ఐతపాగ సంతోష్‌కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి నియోజకవర్గంలో చెప్పుకోదగిన అభివృద్ధి పనులు జరగలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు.ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,రూ.2 లక్షల రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని ఐతపాగ సంతోష్‌కుమార్ తెలిపారు.పేదలకు లక్షలాది రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్‌ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు బీఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు ఫాంహౌస్‌ల నుంచి బయటకు వచ్చి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. కల్వకుర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డా.. ఇక్కడ బీఆర్ఎస్ నాటకాలు సాగవని అయితపాగ సంతోష్‌కుమార్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి: బీఆర్ఎస్

## వనపర్తిలో వంటావార్పు కార్యక్రమం



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్4 జనంసాక్షి:**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి గాంధీచౌక్‌లో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలస రమేష్‌గౌడ్, వనపర్తి మండల అధ్యక్షుడు కే. మాణిక్యం మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వృద్ధులు, వికలాంగుల పెన్షన్లు పెంచడంతో పాటు మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, విద్యార్థినులకు స్కూటీలు తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినా వితంతువులు, హెచ్ఐవీ బాధితులకు ఆసరా పెన్షన్లు అందించిందని వారు పేర్కొన్నారు. 2014 నవంబర్ 14న కొత్తూరు మండలంలో ఆసరా పెన్షన్లను ప్రారంభించినట్లు గుర్తుచేశారు. వృద్ధులు, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పెన్షన్లను పెంచినట్లు తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం పెన్షన్లను మరింత పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హామీలెన్నో,అమలేది వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తాం

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఫైర్





**మహమ్మదాబాద్,సెప్టెంబర్ 04(జనం సాక్షి)**ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తవుతున్నా రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ వందశాతం అమలు కాలేదని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలులోనూ కాంగ్రెస్ సర్కారు చేతులెత్తేసిందన్నారు. శుక్రవారం ఉమ్మడి గండీడ్ మండల వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన, బీఆర్ఎస్ శ్రేణులతో దేశాయిపల్లి, ఎక్స్‌రోడ్ వద్ద బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డి గోపాల్,మాజీ జెడ్పిటిసి, శ్రీనివాస్ రెడ్డి, గాధిర్యాల్ మాజీ సర్పంచి, పి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4,వేల



పింఛన్,విద్యార్థులకు స్కూటీలు,దళితులకు సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని,వాటి అమలు మాత్రం కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్ పథకం కనుమరుగైందని మహేష్‌రెడ్డి మండిపడ్డారు. కల్యాణలక్ష్మితో పాటు తులంబంగారం అందిస్తామన్న హామీఏమైందని ప్రశ్నించారు. రైతులకు రైతుబంధు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిన..కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కోడంగల్ నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని, పరిగి నియోజకవర్గాన్ని మాత్రం గాలికి వదిలేశారని మహేష్‌రెడ్డి విమర్శించారు. గ్రామాల్లో సర్పంచులు గెలిచినా అభివృద్ధి పనులకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాయకులు కాంట్రాక్టులు దక్కించుకుని కోట్ల రూపాయలు సంపాదించుకుంటుంటే.. గ్రామాల అభివృద్ధి మాత్రం పడకేసిందని ఆరోపించారు. వచ్చేఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని, కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తారని మహేష్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్‌దే ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల గ్రామ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత, గ్రామాభివృద్ధే లక్ష్యం

### పోలేపల్లి, పెద్దపల్లి, కొత్త తండాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

### పాల్గొన్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** మహిళా సాధికారత, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి, పెద్దపల్లి, కొత్త తండా గ్రామాల్లో వారు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పోలేపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలేపల్లిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించగా, పెద్దపల్లి, కొత్త తండాల్లో నూతన సమైక్య భవనాలను ప్రారంభించి, లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేసి, వారికి అవసరమైన వసతులు కల్పించడం వల్ల గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే కుటుంబంతో పాటు సమాజం కూడా పురోగమిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. స్వయం ఉపాధి అవకాశాలను పెంచి, ప్రతి మహిళ తన కాళ్లపై తాను నిలబడేలా అండగా ఉంటామని తెలిపారు. ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### కృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి.. -ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**కల్వకుర్తి,సెప్టెంబర్ 4,(జనంసాక్షి):** కల్వకుర్తి శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీకృష్ణుడి జన్మదిన విశిష్టత, ఆయన బోధించిన ధర్మం,సత్యం,ప్రేమ, భక్తి వంటి గొప్ప విలువలను విద్యార్థులకు వివరించారు.చిన్నారులు శ్రీకృష్ణుడు,రాధ తదితర వేషధారణలతో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.విద్యార్థులు ప్రదర్శించిన పాటలు, నృత్యాలు,ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.శ్రీకృష్ణుడి జీవిత చరిత్ర,బాలలీలలు, గోపికలతో ఆయన అనుబంధం, ధర్మ సంస్థాపన కోసం ఆయన చేసిన కృషిని వివరిస్తూ విద్యార్థులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ,,భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగల నిర్వహణ ఎంతో ముఖ్యమన్నారు.శ్రీకృష్ణుడి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని,ఆయన బోధించిన సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిర్వహణ వంటి విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలని సూచించారు.పాఠశాల ప్రధానాచార్యులు సేవకుల రాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి సాధువు మురళీధర్ రెడ్డి, కోశాధికారి కూన కిషోర్, మాతృమండలి సభ్యులు నిర్మల,శ్రీలక్ష్మి, ప్రధానాచార్యులు సేవకుల రాజుతో పాటు ఆచార్యులు,మాతాజీలు,విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల పోషకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విధ్వంస పాలన సాగుతోంది

### గూడెం మహిపాల్ రెడ్డి

### కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద బీఆర్ఎస్ నిరసన



**రామచంద్రాపురం,సెప్టెంబర్ 4(జనం సాక్షి)**పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంస పాలన సాగిస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ హామీల అమలుపై బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా శుక్రవారం కొల్లూరు కేసీఆర్‌నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఫేజ్--2లో తాగునీరు, విద్యుత్, బస్తీ దవాఖానా తదితర సమస్యలపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో సుమారు 38 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పేదల కోసం సుమారు 600 ఎకరాల భూమిని కేటాయించి తక్కువ కాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించామని తెలిపారు.డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులను నోటీసుల పేరుతో వేధించడం సరికాదని హెచ్చరి ంచారు. కొల్లూరు కేసీఆర్‌నగర్ లో తాగునీటి సమస్య, నీటి బిల్లుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ, ఎస్‌టీపీ తదితర మౌలిక వసతుల పనులను పునరుద్ధరిం చేందుకు



చర్యలు తీసుకుంటా మనితెలిపారు.రాబోయేది బీఆర్ ఎస్ ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిపివేసిన సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అర్ధరాత్రి ఫోన్ చేసినా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. అవసరమైన సమయంలో ప్రజలు తమ శక్తిని చూపాలని కోరారు.అనంతరం బి ఆర్ ఎస్ నియోజక వర్గం ఇంచార్జ్ ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారుల ఉపాధికి ఇబ్బంది కలగకుండా 'మా దుకాణాలు మాకే' అనే డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు.కేసీఆర్‌నగర్‌లో పాఠశాల, జూనియర్ కళాశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, 200 పడకల ఆసుపత్రి, రైతుబజార్, బస్ భవన్, స్మశానవాటిక తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌టీపీ నిర్వహణ బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోమిరెడ్డి,బాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### వైభవంగా జలబిందెల ఊరేగింపు, కోలాట భజనలు



**మక్తల్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి)**మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో గల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమైనాయి. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం స్థానిక వల్లభపురం శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయం నుంచి జలబిందెలు, అడుగుల భజన, మహిళల కోలాటాల నడుమ ప్రత్యేక ఊరేగింపుగా పురవీధుల గుండా సాగిన ఈ శోభాయాత్ర శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి చేరుకుంది. అనంతరం స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఈ మహోత్సవంలో 4వ వార్డు కౌన్సిలర్ పీకే నరసింహా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కావలి శ్రీహరి, కోళ్ల వెంకటేష్, డాక్టర్ శ్రీరాములు, కట్ట సురయ్య, కట్ట వెంకటేష్, కావలి ఆంజనేయులు, తిరుపతి నరసింహులు, మామిళ్ల కిష్టప్ప, గుంతల శ్రీనివాసులు, ఆంజనేయులు, గుంతల బాలరాజ్, శ్రీనివాసులు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పోరుబాట



**ఎర్రవల్లి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాట ఇచ్చిన 6 గ్యారంటీలు ఉ 420 మోసాలు 1000 రోజుల విఫల పాలన పైఅలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అలంపూర్ చౌరస్తా ఉ ఎర్రవల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ పోరుబాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అలంపూర్ చౌరస్తా ఉ ఎర్రవల్లి మండల కేంద్రంలో భారీ నిరసన సదస్సు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు రంగారెడ్డి మాజీ ఎంపిటిసి నారాయణ నాయుడు షేక్ పల్లి మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డిఎర్రవల్లి సర్పంచ్ అనితకృష్ణ సాగర్ సాసనులు మాజీ సర్పంచ్ పి.జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఎక్కడ

### బాకీ కార్డుల పంపిణీతో బి ఆర్ ఎస్ నేతలు నిరసన



**సెప్టెంబర్ 5 జిన్నారం జనం సాక్షి** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ఈ శుక్రవారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి మంద రమేష్ శ్రీకాంత్ గౌడ్ ఏర్పుల లింగం తోట నర్సింగరావు నాగరాజు మోహన్ బిక్షపతి నర్సింగ్ రావు సీత రాజు మల్లేష్ రాజు వెంకటేష్ కంది శేఖర్ తదితరులు పాల్గొని బాకీ కార్డులు పంచుతూ కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ప్రతి ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని వారు తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు గా దాసరి చిన్న రాములు

### నేడు సీఎం చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం



**పెబ్బేరు సెప్టెంబర్ 4 (జనం సాక్షి)** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా పెబ్బేరు కు చెందిన దాసరి చిన్న రాములు ఎంపికయ్యారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకోనున్నారు. పెబ్బేరు పట్టణం చెంచువాడ యుపిఎస్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయులు దాసరి చిన్న రాములు ఎక్కడ ఉన్నా ఆ పాఠశాలకు వెలుగు రావడమే కాకుండా విద్యార్థుల్లో నూతన ఉత్తేజం నింపడం అనవాయతి.ఈ గౌరవం ఒక్క నాది మాత్రమే కాదు...నా విద్యార్థుల ప్రేమ, వారి విజయాలు, తల్లిదండ్రుల సహకారం, సహచర ఉపాధ్యాయుల ప్రోత్సాహం, పాఠశాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి దక్కిన గౌరవం. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని విద్యలోనే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, సృజనాత్మకత, సమాజం పట్ల బాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే నా ఉపాధ్యాయ వృత్తి లక్ష్యం.నా పాఠశాలను మరింత అభివృద్ధి చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను, ప్రేరణను ఇచ్చింది. నాపై నమ్మకం ఉంచి, ఈ ఆనందాన్ని నాతో పంచుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలిపారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు




**మిడ్జిల్. సెప్టెంబర్ 4.( జనం సాక్షి)**మహిళలు ఉచిత క్యాన్సర్ స్కానింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని మిడ్జిల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పాండు యాదవ్ సూచించారుకీ.శే. చర్లకోల శ్వేత రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు.శ్వేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహకారం తో ఈ నెల 9,10 వ తేదీల్లోజడ్చర్ల పట్టణం గౌడ ఫంక్షన్ హాల్ లో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడును. ఈ అవకాశాన్ని మిడ్జిల్ మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు క్యాన్సర్ పరీక్షలు చేసుకోలేని పేద ప్రజలకు సదవకాశమని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని శరీరంలోని క్యాన్సర్ లక్షణాలను తెలుసుకోవాలని సూచించారు.

## ఘనంగా వీహెచ్‌పీ స్థాపన దినోత్సవం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### కే. సత్యనారాయణ గౌడ్



**మక్తల్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** మక్తల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీహెచ్‌పీ స్థాపన దినోత్సవం, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మక్తల్ ట్యాంక్ బండ్ నుంచి చందాపూర్ వరకు ఇరువైపులా గతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్గ్‌గా నామకరణం చేసిన రహదారితో పాటు వాసవి మాత చౌరస్తా, నేతాజీ మార్గ్, అంబేద్కర్ చౌరస్తా, బాలగంగాధర్ తిలక్ మార్గ్‌లలో భక్తిశ్రద్ధలతో ఓంకార ధ్వజాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, పట్టణ గౌరవాధ్యక్షులు జుట్ల హనుమంతు, పట్టణ ప్రముఖులు మల్లికార్జునరావు, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, పరశురామ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత



**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 4( జనం సాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశ పెట్టడం జరిగిందని, పది సంవత్సరాల లో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక కేవలం రెండున్నర సంవత్సరాలలోనే ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఐతీ. హలవత్ మోహన్ నాయక్ జిల్లా నాయకులు రాజిరెడ్డిలు తెలిపారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ ఆవరణలో మండలంలోని వివిధ ఆస్పత్రిలో చికిత్సలు పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సుమారు పదకొండు లక్షల రూపాయలు చెక్కులు రావడంతో వాటిని లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజిరెడ్డి మండల అధ్యక్షులు మోహన్ నాయక్ లో మాట్లాడుతూ పేదవారి సైతం కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేసుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందించడం జరుగుతుందని వివిధ ఆస్పత్రిలో చికిత్సలు పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న మండలంలోని 30 మంది లబ్ధిదారులకు సుమారు 11 లక్షల రూపాయల చెక్కులను ఇప్పించేందుకు కృషిచేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు, అభివృద్ధి అనేది కాంగ్రెస్తోనే సాధ్యమైందని, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో చిన్న శంకరంపేట మండలానికి ఎన్ని నిధులు కేటాయించారు తెలపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కేవలం ఒక్క చిన్న శంకరంపేట గ్రామపంచాయతీకే సుమారు కోటి రూపాయల చిల్లర నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పరచుకోవడం జరిగిందని వారు తెలిపారు, అభివృద్ధి అనేది కాంగ్రెస్తోనే సాధ్యం అనే విషయాన్ని తెలుసుకోవాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ల సహకారంతో నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందడం జరిగిందని విద్యా వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ పేదల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోహన్ నాయక్, జిల్లా నాయకులు రాజ్ రెడ్డి, సర్పంచులు పుల్లారావు, ప్రవీణ్ కుమార్, భూమయ్య, మాజీ ఎంపీటీసీ శివకుమార్, నాయకులు నవీన్ కుమార్, రాజాసింగ్, రమేష్ గౌడ్, చిరంజీవి, నారాయణ, అక్బర్, వెంకటేశం, కుమార్, తదితరులు పాల్గొన్నారు,

## విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు అందరూ ఆహ్వానితులే

### ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు



**నాగల్గిద్ద సెప్టెంబర్ 4 (జనం సాక్షి)** విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు అందరూ ఆహ్వానితులే అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ డి. ఓంప్రకాష్ అన్నారు. ఈ నెల 6వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పూలే మార్ట్, మహిళా ప్రాంగణం, బైపాస్ రోడ్, జైత్ర ఆసుపత్రి పైభాగంలో నిర్వహించనున్న విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, ఉపాధ్యాయులకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిగ్గే బాబు మాట్లాడుతూ.. విద్యా హక్కు చట్టం, విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థతో పాటు పలువురు ప్రొఫెసర్లు, హైకోర్టు న్యాయవాదులు, విద్యావేత్తలు హాజరై వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. విద్యార్థుల హక్కులు, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ సమస్యలపై చర్చించేందుకు ఈ సదస్సు మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విద్యారంగంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ ఖైసర్, ఉపాధ్యాయులు పాండురంగారెడ్డి, శివరాం నాయక్, సంతోష్, రవి, పండరీ, కాశినాథ్, ఏసప్ప, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం బంగారం,ఎండుగడ్డికి భారీ గిరాకీ



**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 04(జనం సాక్షి)** ప్రస్తుతం ఖరీఫ్ లో మాగాణిలో నూర్పిడికి యంత్రాల వినియోగం వల్ల పశు గ్రాసం కొరత ఏర్పడింది. యంత్రా లతో నూర్పిడి చేస్తే గడ్డి ఏమాత్రం దక్కడం లేదు. ఫలితంగా గడ్డి ఉత్పత్తి తగ్గడంతో, ఎండుగడ్డి బంగారంగా మారింది. గత రెండేళ్లుగా వ్యవసాయం లాభదాయకంగా లేకపో వడంతో చాలామంది రైతులు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్నారు. పాడి గేదెల పెంపకం పెరిగింది. దీంతో గడ్డి అవసరాలు బాగా పెరిగిపోయాయి. మండలంలో పలుచోట్ల ఎకరా గడ్డి కి రూ.3500 నుంచి రూ. 4 వేలు వరకు పలుకుతోంది. కేవలం పొలం నుంచి వరిగడ్డి ఇంటికి రవాణ చేసేందుకు ట్రాక్టరుకు రూ.1000 వరకు అదనంగా ఖర్చవుతున్నాయి. దూరప్రాంతం నుంచి వరిగడ్డి తరలించాలంటే ఖర్చులు రెట్టింపు అవుతున్నాయి. మిగతా ప్రాంతాల్లో గ్రాసానికి గిరాకీ ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి రైతులు సైతం ఇక్కడకు వచ్చి గ్రాసాన్ని అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో మండల రైతులు గ్రాసాన్ని కొనుగోలు చేయాలన్నా దొరకని పరిస్థితి నెలకొంది. తగ్గుతున్న దిగుబడి... వర్షాభావం కారణంగా గ్రాసానికి కొరతఏర్పడి, ప్రతికూల వాతావరణంతో పశువుల్లో పాల దిగుబడి తగ్గుతుందని అధికారులు అంటున్నారు. ముఖ్యంగా వేడిమి వాతావరణంతో ఇబ్బంది అని చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే బోరు బావుల్లో నీటి లభ్యత తగ్గి గ్రాసం సాగు చేసే రైతులకు నష్టం వాటిల్లుతుంది. రానున్న రోజుల్లో జిల్లాలో పాడి పరిశ్రమతో పాటు, పశు సంపద గడ్డు కాలం ఎదుర్కోవాల్సి వస్తుందేమోనన్న సందేహాలు రైతుల్లో వ్యక్తం అవుతున్నాయి.పాడి పరిశ్రమే ప్రధాన ఆదరవు .గ్రామీణ ప్రాంత రైతులకు ప్రధాన ఆదరువు పాడి పరిశ్రమ ఓవైపు పంటలు సరిగా పండక తిండిగింజలు దక్కని పరిస్థితి ఉంది.



ఈ తరుణంలో రైతులు పశు పోషణపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణంలో పంటలు సరిగా పండక గ్రాసం కొరత ఏర్పడింది. ఒక్కో పశువుకు రోజు ఐదు కేజీల ఎండు గడ్డి అవసరమని పశువైద్యులు చెబుతున్నారు. ఎకరా వరిపంట కూలీల చేత నూర్పిడి చేయిస్తే టన్ను వరకు ఎండుగడ్డి వస్తుంది. యంత్రంతో అయితే పనికిరాని ఏ మాత్రం పశువుకు బలం చేకూర్చని నుగ్గు మాత్రం 250 కేజీలు వస్తుందని అంచనా... ఫలితంగా గ్రాసాల అవసరం పెరిగింది. పచ్చిమేత నీటి లభ్యత ఉన్న చోట్ల రైతులు పెంచుతున్నారు. గడ్డి రేట్లు పెరగడంతో ఆదాయం తగ్గింది....ఎ. యాదయ్య కాశీపూర్...ఎండు గడ్డి రేటు అమాంతం పెరగడంతో పాడి రైతులకు ఆదాయం తగ్గింది. పాడి గేదెలకు పచ్చ గడ్డి తో పాటు ఎండు గడ్డి అలాగే దాన రోజు గేదెలకు పెడితే నే గేదెలు అనుకున్నంత పాలు ఇచ్చే పరిస్థితి నెలకొంది. రైతు వద్ద మూడు పాడి గేదెలు ఉంటే రోజు వాటికి రూ.300 నుంచి రూ.450 ఖర్చవుతుంది. కంది మండలం కాశీపూర్ నుంచి నిత్యం సంగారెడ్డికి పాలు సరఫరా చేస్తున్న లీటరు పాలు రూ 80 రూపాయలు అమ్ముతున్నప్పటికీ లాభం చేకూరడం లేదు. పాలపై వచ్చే ఆదాయం కన్నా గేదెలకు పెట్టుబడి పెట్టే గడ్డి, దానాకే ఎక్కువ ఖర్చవుతుంది.

# మద్దూరులో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



**మద్దూరు సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మద్దూరు మున్సిపల్ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో మద్దూరుకు చేరుకున్న ముఖ్యమంత్రికి నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మద్దూరులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ముందుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను సీఎం పరిశీలించారు. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 13,670 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంతో మూడు అంతస్తుల్లో కళాశాల భవనాన్ని నిర్మిస్తున్నట్లు సంబంధిత అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయాలని సీఎం సూచించారు. ఆ భూమి పట్టా భూమి అయితే హక్కుదారుల నుంచి కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణం ఏర్పాటు చేయడంతో పాటు ప్రహరీ గోడ నిర్మించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు.డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను వచ్చే మార్చి నెలలోగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు తరగతులు అందుబాటులోకి వచ్చేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం మద్దూరులో నిర్మాణంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాల భవన నిర్మాణ పనులను సీఎం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రోడ్లమీదకి కాదు అసెంబ్లీకి రండి

### అభివృద్ధి వెయ్యి రోజుల్లోనే చేసి చూపించాం

### విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 4(జనం సాక్షి);**ప్రతిపక్షాలు రోడ్లమీద కాదని అసెంబ్లీ కావాలని,గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లోనే చేసి చూపించిందని,ఈ అభివృద్ధిని ఓర్వలేకనే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని డీసీసీ ప్రజా బంగ్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ కే అంకితమై అల్లుడు, కొడుకును రోడ్లమీదకి పంపాడని, ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ వదిలి అసెంబ్లీకి వస్తే మా నాయకుడు రేవంత్ రెడ్డి సమాధానం చెప్తారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూటికి 90 శాతం అమలు చేసిందని, రోడ్ల మీదకు వచ్చి డ్రామాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని ఆయన అన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మేలేమీ లేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు,ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందించే ప్రక్రియను చేపట్టిందని తెలిపారు.గ్రామాల్లో ప్రధాన సమస్యగా ఉన్న అంతర్గత రహదారుల నిర్మాణంతో పాటు, మండల ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ప్రధాన రహదారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కోట్లా రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపిందని రాజీవ్ రెడ్డి వివరించారు.అలాగే ఉన్నత విద్యను పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత కోసం పోలీస్, ఫారెస్ట్ తదితర శాఖల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిపక్షాలు రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.లేనిపక్షంలో భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గమనిస్తున్నారని రాజీవ్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్లు గట్టు గౌస్, మద్దిలేటి,జనరల్ సెక్రటరీలు శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సంకాపురం రాముడు, మధు నాయుడు, కాకులారం నర్సింహులు, నగేష్, టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి, నరేందర్, ఉప్పల్ తిమ్మారెడ్డి, ఆయా మండల అధ్యక్షులు,ఎర్రవల్లి నర్సిరెడ్డి,లక్ష్మేందర్ రెడ్డి, ఆంజనేయులు, రాజు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం



**మల్దకల్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**మండల కేంద్రంలో 1000 రోజుల కాంగ్రెస్ వైఫల్య పాలనలో భాగంగాఎన్నికల గ్యారెంటీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు,మహిళలకు 2500, కెసిఆర్ కిట్టు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,తులబంగారం విద్యార్థులకు స్కూటీలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగాబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు భారీ ర్యాలీ నిర్వహించి,మల్దకల్ బస్ స్టాండ్ దగ్గర ప్రధాన రహదారిపై శుక్రవారం వంట వార్పు చేసి,పెద్ద ఎత్తున నిరసన తెలిపి,వికలాంగులు,మహిళలకు,విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.శ్రీ స్వయంభులక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని,స్వామివారి ఆశీస్సులను పొందారు.ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గ ఇన్చార్జ్,బాస్ హనుమంత నాయుడు మాట్లాడుతూఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు, వృద్ధులకు,మహిళలకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ ఉందో బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.ప్రతి కాంగ్రెస్ నాయకుడిని హామీల అమలుపై నిలదీసిప్రజలకు రావాల్సిన బాకీని అడిగి వసూలు చేసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.పుట్టిన బిడ్డకు అందాల్సిన కేసీఆర్ కిట్ నుంచి విద్యార్థులకు ఫీజు కార్డులు, యువతులకు స్కూటీలు, వివాహమైన మహిళలకు రూ.1.00,116 రూపాయలు అదనంగా తులం బంగారం,ఆసరా పింఛన్లను రూ.4 వేలకు,దివ్యాంగుల పింఛన్లను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీలు ఇచ్చిందని పేర్కొన్నారు.పుట్టిన బిడ్డ నుంచి పండు వృద్ధుల వరకువిద్యార్థుల నుంచి రైతులు,రైతు కూలీలు, ఆటో కార్మికుల వరకు ప్రతి వర్గానికి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వాటి అమలును విస్మరించిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన ప్రభుత్వంహామీలను పక్కనపెట్టి కాలయాపన చేయడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకటరాములు,మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,జి.రాఘవేంద్ర రెడ్డి,పటేల్ జనార్ధన్ రెడ్డి,ప్రతాప్,డి.శేఖర్ నాయుడు,సర్పంచులు సత్యాన్న,సాకి డేవిడ్,భరత్ సింహారెడ్డి, తిరుమలేష్,బాసు గోపాల్,వెంకటేష్ నాయుడు,మధు కుమార్,ఆంజనేయులు, సి.కె.రంగన్న,మాలిక్,పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## శాంతినికేతన్ విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**తెలకపల్లి, సెప్టెంబర్ 04, (జనం సాక్షి):**మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో అలరించారు. బాలకృష్ణుడి లీలలను ప్రతిబింబించేలా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు, భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. సంప్రదాయంలో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం, బోధనలు విద్యార్థుల్లో సత్యం, ధర్మం, కర్తవ్యనిష్ఠ, మానవతా విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారి జాబిలమ్మ



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని చర్లపల్లి గ్రామానికి చెందిన రాకేష్ గౌడ్, సాయి ప్రియ దంపతుల చిన్నారి జాబిలమ్మ శుక్రవారం బాలకృష్ణుడి వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. పసుపు పంచె, నెమలి పింఛం కిరీటం, నుదుటిపై తిలకం, ముత్యాల హారాలతో సాక్షాత్తు ఆ చిన్ని కృష్ణుడిలా మెరిసిపోతూ తన ముద్దు ముద్దు చేష్టలతో అందరి మనసులను దోచుకున్నాడు. అలాగే కావేరమ్మపేటలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానాచార్యులు గోస్కె మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మతాజీలు, పోషకులు, పూర్వ విద్యార్థులు పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

## ఆక్రమణల తొలగింపుపై ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** మండల పరిధిలోని కొత్త తండా గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవన ప్రారంభోత్సవానికి శుక్రవారం హాజరైన ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిలకు గిరిజన విద్యార్థి సంఘం జాతీయ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ వద్యావత్ రమేష్ నాయక్, గ్రామస్థులు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలు.. అక్రమ నిర్మాణాలను తొలగించి భూకబ్జాలను అరికడతామని, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి సర్వీస్ రోడ్డు పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తకోట నూతన సీఐ కి సన్మానం




**పెబ్బేరు సెప్టెంబర్ 4 జనం సాక్షి** కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ.డి. రమేష్‌ను పెబ్బేరు మున్సిపల్ ఛైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ యంత్రాంగానికి మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు, మోతే రాములు, రాములు యాదవ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల మహనీయుడు కొర్వి కృష్ణ స్వామి నీలం మధు ముదిరాజ్

## ఆయన కృషితోనే హైదరాబాద్ మాస్టర్ ప్లాన్



**పటాన్చెరు సెప్టెంబర్ 4 (జనం సాక్షి)** కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం నాడుచిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నీలం మధు. హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసి ఆయన ముందుచూపుతో చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోయింది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల ముద్దుబిడ్డ మహానేత కొర్వి కృష్ణస్వామి అని, ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయుడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి అని ఆయన బహుజనుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆ మహానేత ఆశయాలను ఆయన స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమిస్తే ఊరుకునేది లేదు

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి హెచ్చరిక



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 4(జనం సాక్షి)** రామచంద్రాపురం మండలం బీహెచ్ఈఎల్ పరిధిలోని మాక్స్ సొసైటీ 60 అడుగుల రోడ్డుకు ఫెన్సింగ్ వేసి అడ్డుకోవడంపై ఎమ్మెల్సీ అంజిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల రాకపోకలకు కేటాయించిన రహదారిని ఆక్రమించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. స్థానికుల ఫిర్యాదుతో ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆయన, జీహెచ్ఎంసీ డీసీ ప్రదీప్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. రోడ్డు స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకుని ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆక్రమణకు బాధ్యులైన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని స్థానికులకు సూచించారు.

# తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న

## : నీలం మధు ముదిరాజ్

### నాగర్ కర్నూల్ లో పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు ఐదు లక్షల విరాళం ప్రకటించిన నీలం



**పటాన్చెరువు సెప్టెంబర్ 4 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర రాబిన్ హుడ్ , పేద ప్రజల ఆకలి తీర్చిన మహానుభావుడు పండగ సాయన్న అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నుంచి విచ్చేసిన నాయకులు, నాగర్‌కర్నూల్ పట్టణంలో పండగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ముదిరాజ్ సమాజం చిరకాల కోరికను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన ఐదు లక్షల విరాళం ప్రకటించి ముందస్తుగా రెండు లక్షల రూపాయల విలువచేసే చెక్కును నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ పండుగ సాయన్న ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేశానని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మల్లికార్జున్, సుంకరబోయిన మహేష్, వాకిటి ఆంజనేయులు, ధనంజయ్, తిరుపతయ్యా, బాబు, నర్సయ్య, నిరంజన్, నరసింహ, లక్ష్మయ్య, రుద్రయ్య, శంకర్, చెనకేశువులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మహిళల పట్ల చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

## 420 హామీలు ఎక్కడ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**రాయికోడు, సెప్టెంబర్ 4, (జనం సాక్షి)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి లు ఆరోపించారు. కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వంటా--వార్పు కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పక్కనపెట్టి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చి 33 నెలలు గడిచినా అమలు చేయలేదని మండిపడ్డారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు రూ. 4 వేల పెన్షన్, రైతులకు రైతుభరోసా, వరి పంటకు రూ. 500 బోనస్, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12 వేల సాయం వంటి



హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రానున్న రోజుల్లో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చేవెళ్ల విఠల్, ప్రధాన కార్యదర్శి శంకర్, రాయికోడు సర్పంచ్ రాధ తుకారాం, మాజీ జడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్, పలు గ్రామాల బిఆర్ఎస్ సర్పంచ్‌లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ యువజన అధ్యక్షులు, మాజీ మండల వైస్ చైర్మన్, మాజీ కోఆప్షన్ సభ్యులు, మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మునిపల్లి, వట్‌పల్లి మండలాల బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా వద్దనోళ్లే ధర్నా చేస్తుండ్రు

## ఆరోజు ధర్నా వద్దు..ఈ రోజు ధర్నా ముద్దా

### కోహిర్ చౌరస్తా నుండి బైకు ర్యాలీలో కదనబేరిలో మల్లన్న

**కోహిర్, సెప్టెంబర్ 4 జనం సాక్షి :** పదేళ్ల కెసిఆర్ హయంలో ఉద్యమకారులపై రాళ్లు రువ్విన చరిత్ర ఏవ్వరు మరిచి పోలేరని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన ఉద్యమకారుల కుటుంబానికి ఉద్యోగం ఇవ్వలేని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధర్నాలు, రాస్తోరోకోలు ఎందుకు చేస్తున్నారని ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్ అన్నారు. శుక్రవారం కవెల్లి చౌరస్తా నుండి జహీరాబాద్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ధర్నాలోద్దన్న వద్దని, ఇప్పుడు ధర్నాలు ముద్దు అని ధర్నాలు చేస్తుంటే ప్రజలు నవ్వుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేస్తున్నారని రామలింగారెడ్డి, మల్లన్న పాటిల్ లు మండిపడ్డారు. తెలంగాణ ప్రజలపై కపట ప్రేమ చూపుతూ ఏడు రోజులు ధర్నా ఎందుకు చేస్తున్నారో ఒక్కసారి ఆత్మ విమర్శన చేసుకోవాలని ఆవేదన



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్, కోహిర్ పట్టణ అధ్యక్షుడు ముజఫర్, కౌన్సిలర్లు జగదీశ్వర్, శీరిష రాణరాణ సీనియర్ నాయకులు శంశూర్ అలీ, కవెల్లి క్రిష్ణ, బ్లాక్ ప్రెసిడెంట్ అర్షద్ అలీ, అష్రఫ్, రాచన్న, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు అశోక్, విద్యా సాగర్, రాజుకుమార్, విష్ణు, అనిల్, దయానంద్ పాటిల్, వీరారెడ్డి, బిచ్చన్న, లాయక్, హైమద్ అలీ, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో విద్యార్థినిపై దాడికి యత్నం

- ముఖాలకు మాస్కులు ధరించి వచ్చిన ఇద్దరు యువకులు
- చేతులు కట్టి, నోట్లో గుడ్డలు కుక్కి వీడియో చిత్రీకరణ
- విద్యార్థిని ఫోన్ నుంచే తండ్రికి వీడియోలు పంపి పరారీ
- నిందితుల కోసం సంగారెడ్డి టౌన్ పోలీసుల గాలింపు

**సంగారెడ్డి బ్యూరో, సంగారెడ్డి సెప్టెంబర్ 4(జనం సాక్షి):** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినిపై ఇద్దరు యువకులు దాడికి యత్నించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ముఖాలకు మాస్కులు ధరించి కళాశాలలోకి ప్రవేశించిన యువకులు విద్యార్థినిని వెంబడించి, కళాశాలలోని 2 ఫ్లోర్ తీసుకెళ్లి ఆమె చేతులను చున్నీతో కట్టి, నోట్లో గుడ్డ కుక్కి వీడియోలు, ఫొటోలు తీసినట్లు సమాచారం. సంగారెడ్డి జిల్లాపుల్కల్ మండలానికి చెందిన సెకండ్ ఇయర్ విద్యార్థిని గురువారం మధ్యాహ్నం కళాశాలలో ఉండగా ఇద్దరు యువకులు మాస్కులు ధరించి కళాశాలలోకి ప్రవేశించినట్లు తోటి విద్యార్థులు తెలిపారు. రెండో అంతస్తులో విద్యార్థినిపై దాడికి యత్నించడంతో ఆమె తప్పించుకుని మూడో అంతస్తుకు వెళ్లింది. తండ్రికి ఫోన్ చేసి సమాచారం అందించే ప్రయత్నం చేస్తుండగా యువకులు అక్కడికి చేరుకుని ఆమెను అడ్డుకున్నట్లు తెలుస్తోంది. విద్యార్థిని చేతులను చున్నీతో కట్టి, నోట్లో గుడ్డ కుక్కి ఆమె ఫోన్‌ను తీసుకున్న యువకులు ఘటనను వీడియో, ఫొటోలు తీశారు. అనంతరం అదే ఫోన్ నుంచి వాటిని విద్యార్థిని తండ్రికి పంపి అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. తండ్రి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కళాశాల మూడో అంతస్తులో విద్యార్థిని ఉన్నట్లు గుర్తించిన సిబ్బంది, విద్యార్థులు అక్కడికి చేరుకునే సమయానికి ఆమె స్పృహ తప్పి పడిపోయి ఉండటంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. పది రోజులుగా విద్యార్థిని కోసం గాలింపుబాధిత విద్యార్థినికి చెందిన ఫోన్ నుంచి ఓ యువకుడికి ఇటీవల అసభ్యకర వీడియోలు వెళ్లినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కక్ష పెంచుకున్న యువకులు కొంతకాలంగా విద్యార్థిని కోసం గాలిస్తున్నట్లు సమాచారం. అయితే ఆ వీడియోలను తాను పంపలేదని, తన ఫోన్ నుంచి మరో విద్యార్థిని పంపిందని బాధితురాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఘటనపై సంగారెడ్డి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండో అంతస్తులో విద్యార్థినిపై దాడికి యత్నించడంతో ఆమె తప్పించుకుని మూడో అంతస్తుకు వెళ్లింది. తండ్రికి ఫోన్ చేసి సమాచారం అందించే ప్రయత్నం చేస్తుండగా యువకులు అక్కడికి చేరుకుని ఆమెను అడ్డుకున్నట్లు తెలుస్తోంది. విద్యార్థిని చేతులను చున్నీతో కట్టి, నోట్లో గుడ్డ కుక్కి ఆమె ఫోన్‌ను తీసుకున్న యువకులు ఘటనను వీడియో, ఫొటోలు తీశారు. కళాశాల పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ నిందితుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం ఉందా, సంగారెడ్డి లోని ప్రభుత్వ తార కళాశాలలో విద్యార్థినిపై జరిగిన సంఘటనలో కళాశాల యజమాన్యం నిర్లక్ష్యం ఉందా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తార కళాశాల ఆవరణలో రెండు రెండు వసతి గృహాలు ఉండగా విద్యార్థులు ఎప్పుడు కళాశాల ప్రాంగణంలో తిరుగాడుతుంటారు. కళాశాల సమయంలోనే సంఘటన జరగడం అనుమానాలకు తావిస్తుంది. విద్యార్థినిని వెంబడించిన దుండగులు మధ్యాహ్నం 3 గంటలకు కళాశాలలోని రెండవ అంతస్తు వరకు తీసుకెళ్లినప్పటికీ అక్కడ ఉన్న విద్యార్థులు , అధ్యాపకులు, సిబ్బంది గమనించకపోవడం ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా గమనించి ఉంటే విద్యార్థినిపై సంఘటన జరిగేది కాదని పలువురు అనుకుంటున్నారు.

# జి రామ్ జి మొదటి గ్రామ సభను విజయవంతం చెయ్యండి

## కార్యదర్శి రవి కుమార్



**ఖిల్లా ఘనపురం,04, సెప్టెంబర్, జనం సాక్షి:**మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ భవనం లో శనివారం వెబ్ జి రామ్ జి మొదటి గ్రామ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి రవి కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు ఇట్టి సమావేశం లో జి రామ్ జి చట్టం యొక్క పూర్తి విషయాలను ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలకు వివరించడం జరుగుతుంది కావున గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్ తో పాటు అన్ని వార్డు ల వార్డు సభ్యులు ప్రజా ప్రతి నిధులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కార్యదర్శి రవి కుమార్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా లక్ష్మయ్య ఎంపిక




**మిడ్జిల్. సెప్టెంబర్ 4.( జనం సాక్షి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల ఎంపికలలో ఎంపిక చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా మిడ్జిల్ మండలం లోని దోనూర్ గ్రామ ఎంపీపీఎస్ పాఠశాల ఎస్ జి టి ఉపాధ్యాయుడు లక్ష్మయ్య ఎంపిక అయ్యారు. మండలంలోని పనిచేస్తున్న లక్ష్మయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంచుకోవడం పట్ల మిడ్జిల్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జడ్చర్ల సమగ్ర వికాసమే లక్ష్యం

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** జడ్చర్ల సమగ్ర వికాసమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, భూమి పూజలు నిర్వహించారు. అయోధ్య నగర్‌లోని శ్రీ సింధూర గణపతి దేవాలయ మండప అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం మండపాన్ని నిర్మిస్తున్నామని, ఆధ్యాత్మిక సంప్రదాయాలను గౌరవిస్తూ దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని స్పష్టం చేశారు. అనంతరం 24వ వార్డు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఎంప్లాయిస్ కాలనీలో పార్క్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాలనీవాసులకు ఆహ్లాదకర వాతావరణం, వాకింగ్ ట్రాక్, పిల్లలకు ఆట స్థలం అందుబాటులోకి తెచ్చేందుకే ఈ పార్క్ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రతి వార్డులోనూ ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల వంటి మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తామని చెప్పారు. పనులన్నింటినీ నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నీడలో గద్వాల లైబ్రరీ



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**గద్వాల్ కేంద్రంలోని ప్రభుత్వ లైబ్రరీ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై పాఠకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ ఉదయం 7:30 గంటలకు తెరవాల్సిన లైబ్రరీని 10:30 దాటినా తెరవకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. ఉదయమే వచ్చి గంటల తరబడి లైబ్రరీ బయటే వేచి ఉండాల్సి వస్తోంది. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా కలెక్టర్ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూసి, లైబ్రరీ సేవలు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# రేవల్లి, ఏదుల మండలాల్లో కాంగ్రెస్ వెయ్యి రోజుల విజయోత్సవ బైక్ ర్యాలీ



**రేవల్లి, సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** రేవల్లి, ఏదుల మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ వెయ్యి రోజుల పరిపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ వెయ్యి రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షులు సుల్తాన్ అలీ పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఇరు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కేటీదొడ్డి : సెప్టెంబర్ 04(జనం సాక్షి )** మండలం లోని శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నారులు శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషధారణలతో వేడుకలకు ప్రత్యేక నిలిచారు. ఈ సందర్భంగా చిన్నారులు ధరించిన శ్రీకృష్ణుడి రూపాలు, నెగ్గి నెమలి పింఛాలు, చేతిలో వెండి మురళీలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను భక్తిశ్రద్ధలతో ముస్తాబు చేసి శ్రీకృష్ణుని లీలలను స్మరించుకున్నారు. ఈ వేడుకలు స్థానికంగా అందరినీ మంత్రముగ్ధులను చేస్తూ, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పాయి.

# పొదుపు అభివృద్ధికి మలుపు




**గద్వాల, సెప్టెంబర్ 4 (జనం సాక్షి)** ఎల్ఐసీ బ్రాంచ్ ఆధ్వర్యంలో 70వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సంస్థ ఆవిర్భవించి డెబ్బై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గద్వాల పట్టణంలో గురువారం ప్రత్యేక వారోత్సవాలను నిర్వహించారు. బీమా ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఎల్ఐసీ అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు కలిసి పట్టణంలో ఒక భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యూనియన్ కార్యదర్శి రంగారావు మాట్లాడుతూ, 1956లో ఏర్పాటైన ఎల్ఐసీ నేడు దేశవ్యాప్తంగా అప్రతిహతంగా దూసుకుపోతోందని, కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏజెంట్లను, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో ఎల్ఐసీ అధికారులు, పెద్ద సంఖ్యలో ఏజెంట్లు, సిబ్బంది పాల్గొని ఉత్సాహంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు




**మల్దకల్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**మండలం పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల పి.డి.ఎస్ (రేషన్) బియ్యాన్ని మల్దకల్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన యెరుకలి పరుశురాముడు లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి,ఎక్కువ ధరకు విక్రయించి అక్రమ లాభం పొందే ఉద్దేశంతో తన ఇంట్లోని బాత్‌రూమ్‌లో నిల్వ ఉంచగా,ఉదయం 05:50 గంటల ప్రాంతంలో బ్లూ కోల్ట్ పెట్రోలింగ్ విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు తిప్పారెడ్డి,సుధాకర్ లు తనిఖీ చేసి 14 సంచులలో ఉన్న బియ్యాన్ని గుర్తించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా దాచిన ఈ బియ్యాన్ని నిందితుడితో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# గద్వాల లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 4(జనం సాక్షి);** గద్వాల పట్టణం లో శుక్రవారం గాంధీ చౌకు లో ఉన్న శ్రీ కృష్ణ దేవాలయం నుండి శ్రీ కృష్ణ పల్లకి లో కృష్ణుడి ప్రతిమను పూలతో అలంకరణ చేసి భక్తులు అ పల్లకి ని మోస్తూ గాంధీ చౌకు నుండి కొత్త బస్టాండ్ మీదుగా రాజీవ్ మార్గంలో ఊరేగింపు చేస్తూ స్త్రీలు పురుషులు కలసి కోలాటం వేస్తూ నాట్యం చేస్తూ ఊరేగింపు చేయడం జరిగింది. బీచుపల్లి మరికొందరు వారి గురువు బోధనలు అనుసరించి వారి గురువు ఆదేశాల ప్రకారం గా ప్రతి సంవత్సరం ఈ విదంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న పద్ధతి పూర్వంలో శ్రీ కృష్ణ లోక కళ్యాణం కోసం, దుర్మార్గం ను అంతం చేయడానికి ఈ లోకంలో యోశోదమ్మా కు జన్మించడం జరిగిందనీ, అందుకే భక్తులు అనేకులు వచ్చి ఈ కార్యక్రమం లో పాల్గోని శ్రీ కృష్ణుడి ఆశీస్సులు పొందుకుంటున్నారనీ వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆయా వీధిలకు చెందిన స్త్రీలు పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం మూలనపడ్డాయి

## మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా మూలనపడ్డాయని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ శుక్రవారం జడ్చర్ల పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 3వ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్థానిక గౌడ ఫంక్షన్ హాల్ వద్ద వృద్ధులు, మహిళలు, ఆడబిడ్డలు, వికలాంగులతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ వాల్య నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా, వంటా-వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. . రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ 80వ వసంతాల గోడపత్రిక ఆవిష్కరణ




**మల్దకల్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ఏర్పడి 80 సంవత్సరాలు అయిన సందర్భంగా వసంతోత్సవాలను జరుపుకోవడం అభినందనీయమని గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంఘ నాయకుల సమక్షంలో స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ గోడ పత్రికనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్,కాలోజి నారాయణరావు,మగ్దూం మొయినుద్దీన్,రాఘవాచారి, శ్యాంసుందర్రావు లాంటి మహామహులు పనిచేసిన ఉపాధ్యాయ సంఘం అయిన ఎస్టీయూ,కేవలం ఉపాధ్యాయ సమస్యలే కాకుండా విద్యా వ్యవస్థ అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని అన్నారు. ఈనెల 27వ తారీఖున నాగోల్, హైదరాబాద్ నందు జరిగే సంఘ 80వ వసంత వేడుకలుఘనంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పులిపాటి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.డి. యూనుస్ పాష,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శంకర్ నాయక్, జిల్లా ఆర్థిక కార్యదర్శి విజయభాస్కర్,చెన్నకేశవులు, వెంకటేష్,జయరాజు, శ్రీహరి,కిషోర్ చంద్ర, గౌరీ శంకర్,భీమన్న, అయూబ్,సురేందర్ రావు, నయూమ్,గణేష్ నాయక్, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**మునిపల్లి, సెప్టెంబర్ 04(జనం సాక్షి)**పిల్లల చదువుపై తల్లిదండ్రులు అనునిత్యం గమనిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సూచించారు. శుక్రవారం సదాశివపేట పట్టణంలోని మునిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు బండారి పాండు గృహానికి వెళ్లారు. అక్కడ విద్యార్థులు సాయి చరణ్, రేవంత్,గుణ వర్షిత, సాహితీ తో మాట్లాడుతూ... చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉపాధ్యాయుల పట్ల, తోటి విద్యార్థులతో కలిసిమెలిసి ఉంటూ చదువుపై దృష్టి పెట్టాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వారిని గమనిస్తూ చదువుపై సృష్టి మళ్లించేలా చూడాలని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## పటాన్చెరులో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**పటాన్చెరు సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**పటాన్చెరు పట్టణ పరిధిలోని స్థానిక జెపి కాలనీలోరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం నాడు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక విద్యానికేతన్ టెక్నో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాయి తేజ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది. ఈ వేడుకలకు ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి,మాజీ ప్రోటన్ చైర్మన్ భూపాల్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు కుర్ర సత్యనారాయణ,వెన్నవరం ఆదర్శ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సప్పన్నదేవ్, సీపీఐ నాయకులు ప్రకాష్ రావుమాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయ్ కాడి విజయ్ కుమార్,నీలం మధు ముదిరాజ్, తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఇంకా నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అన్నదాన కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## శ్రీ విద్యాలో జన్మాష్టమి సందడి



**పాపన్నపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి)** :మండల కేంద్రం లోని శ్రీవిద్య పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. విద్యార్థులు శ్రీ కృష్ణుడు,గోపికల వేషాధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపింది. విద్యార్థులు పోటీ పడుతూ ఈ తంతులో పాల్గొన్నారు. చిన్నారుల నృత్యాలు,సాంప్రదాయ ప్రదర్శనలు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా,కరస్పాండెంట్ నిటలాక్షప్ప,సుమన్,ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం, సెప్టెంబర్ 04 (జనం సాక్షి):**కొల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అందజేశారు. అనారోగ్యంతో శిక్ష పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎం ఆర్ ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అత్యవసర వైద్య చికిత్సలు, ఖరీదైన వైద్య సేవలు అవసరమైన సమయంలో ఈ సహాయము బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు సీఎం ఆర్ ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా, వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పేద ప్రజలకు వైద్య పరంగా అండగా నిలిచేందుకు సీఎం ఆర్ ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనారోగ్యంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లభించే ఆర్థిక సహాయం కొంత మేరకు ఊరట కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అర్హులకు ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల క్షే మం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని, ముఖ్యంగా పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సాంక్షేమ పథకాలు, వైద్య సహాయాన్ని ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాదన్న గారి రవితేజ రెడ్డి, మండల యువత అధ్యక్షులు తునుకులపల్లి సంతోష్ రావు, బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, సర్పంచులు స్వామి, మోహన్, నాయకులు పుర్రె ప్రభాకర్, సిద్ది రాములు, మహేష్, శ్యాం రావు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల, పశువుల షెడ్ల వద్ద సీసీ కెమెరాలు పెట్టుకోవాలి

### షెడ్డుల వద్ద కాపాడదారులను పెట్టుకోవాలి



**తూప్రాన్ సెప్టెంబర్ 4( జనం సాక్షి):::** గొర్రెలు మేకల షెడ్ల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా పెట్టుకోవాలి అని ఎస్సై గంగరాజు గొర్రె మేకల ,కాపర్ల, పశువుల యజమానులకు సూచించారు.తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన నరేందర్ అనే వ్యక్తి తనకు చెందిన మేకలు, గొర్రెలను రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు షెడ్లోకి ప్రవేశించి 5 మేకలను అపహరించుకెళ్లినట్లు నరేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాము. నిందితులను గుర్తించేందుకు అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోంది. పరిసర ప్రాంతాల్లోన సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ, అనుమానితుల కదలికలపై కూడా నిఘా ఉంచుతున్నాము.ఈ నేపథ్యంలో తూప్రాన్ పోలీసుల సూచనలు: చేశారు. మేకలు, గొర్రెలను రాత్రి సమయంలో సురక్షితమైన షెడ్లలో ఉంచాలి.,- షెడ్ల వద్ద వీలైనంత వరకు సీసీటీవీ కెమెరాలు, లైటింగ్ మరియు తాళాల భద్రత ఏర్పాటు చేసుకోవాలి,- షెడ్ల వద్ద రాత్రి సమయంలో సెక్యూరిటీ/కాపలాదారులను ఏర్పాటు చేసుకోవాలి.,- అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల నీ తెలిపారు. గ్రామాల్లో పశువుల దొంగతనాల నివారణకు ప్రజలు పోలీసులతో సహకరించాలన్నారు.ప్రజల అప్రమత్తతతో పశువుల దొంగతనాలను నివారించవచ్చు. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తూప్రాన్ పోలీసులు సూచించారు.

## కమ్యూనిజం ద్వారానే దళితులు చైతన్యవంతులైనారు

### పేదలకు విద్యను దూరం చేసే కుట్ర చేస్తున్నారు

### ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



**మిడ్జిల్ . సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**కమ్యూనిజం ద్వారానే దళితులు, పేదలు సామాజికంగా చైతన్యవంతులయ్యారని ప్రశ్నించే తత్వాన్ని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం దళితులకు నేర్పిందని శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ ప్రముఖ ప్రజా కవి, గాయకుడు గోరేటి వెంకన్న అన్నారు. గురువారం రాత్రి మిడ్జిల్ మండల కేంద్రంలో డిప్యూటీ పారామెడికల్ అధికారిగా వాడియాల కృష్ణయ్య పదవీ విరమణ కార్యక్రమంలో తోటి ఉద్యోగుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సమాజంలో దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, వారిలో రాజకీయ, సామాజిక చైతన్యం తీసుకురావడానికి కమ్యూనిజం ఎంతగానో దోహదపడిందని చెప్పారు. సమాజంలో అన్యాయాలను ఎదిరించడం, హక్కుల కోసం పోరాడడం, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చడంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పాత్ర ఎనలేనిదని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే సరైన భావజాలం, సామాజిక స్పృహ ఉండడం వల్ల ప్రజాస్వామ్య బద్ధంగా హక్కులను సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. ఉద్యమాల నుండి ఉద్యోగంలోకి వెళ్లిన కృష్ణయ్య సేవలు అభినందనీయమని కొనియాడారు.సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రాములు మాట్లాడుతూ , భూస్వాములకు వ్యతిరేకంగా , పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి కృష్ణయ్య అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి కుట్రలు చేస్తుందని, బిజెపి పరిపాలించే రాష్ట్రాలలో చాలావరకు ప్రభుత్వ పాఠశాలలు మూతపడినాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల తిప్పి కొట్టడానికి చైతన్యమైన యువకులు ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడుతూ, పాలమూరు బిడ్డలు పౌరుషమైన బిడ్డలని, దళిత వర్గాలలో చైతన్యమైన మిడ్జిల్ మండల నాయకులు చైతన్యం మరువలేనిదని చెప్పారు.కృష్ణయ్యపదవీ విరమణ పొందినప్పటికీ, ఆయన సమాజ సేవలో మరియు చైతన్య కార్యక్రమాల్లో క్రియాశీలకంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వాడియాల కృష్ణయ్య దంపతులను ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మరియు స్థానిక నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పరుశరాములు, కృష్ణ కుమార్, జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, రాజేశ్వర్, సుధాకర్, సాయిలు, దేవయ్య, టీఎన్జీవో జడ్చర్ల తాలూకా అధ్యక్షులు తిరుపతయ్య, వీరస్వామి, సైలాబు, మీదింటి సురేందర్, టైగర్ జంగయ్య, దేవయ్య, వెంకటయ్య, బాలయ్య, గాలి యాదయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఎడ్ల శంకర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, పాండు, హెల్త్ అసిస్టెంట్ జంగయ్య, ప్రవీణ్ కుమార్, అడ్వకేట్ రాములు, కృష్ణయ్య, నరసింహులు, తిరుమల జంగయ్య, చిన్న భీమయ్య జంగయ్య , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన వేళ ప్రతిపక్షాలపై ఉక్కుపాదం

### బీఆర్ఎస్, బీజేపీ, ఎస్ఎఫ్ఐ నేతల ముందస్తు అరెస్టులు



**మద్దూరు సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం మద్దూరు మండల కేంద్రంలో పర్యటించిన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోపాల్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. సీఎం పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నాయకులు నిరసన తెలిపే అవకాశం ఉందనే కారణంతో వారిని ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం, కేసులు నమోదు చేసి వేధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతును అణచివేయడం సరికాదని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్ చేశారు. మద్దూరు ప్రాంతంలో బీజేపీ, ఎస్ఎఫ్ఐతో పాటు వివిధ ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులను పోలీసులు అర్ధరాత్రి సమయంలో అదుపులోకి తీసుకున్నట్లు ఆయా పార్టీల నాయకులు ఆరోపించారు. అరెస్ట్ చేసిన వారిని వివిధ మండల కేంద్రాల్లోని పోలీస్‌స్టేషన్లకు తరలించినట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు, విద్యార్థి సంఘాల నేతలను ముందస్తుగా అరెస్ట్ చేయడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, కేసులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీ బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని జడ్చర్ల పరిధిలోని కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న ఈ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అలంకరణలు చేపట్టారు. పూజా కార్యక్రమాల్లో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని స్థానిక భక్తులు, మహిళలు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నంగునూరులో ఘనంగా యాదవ సంఘం ర్యాలీ



**నంగునూరు,సెప్టెంబర్ 4 (జనం సాక్షి )**శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని నంగునూరు మండల కేంద్రంలో నంగునూరు గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. యాదవ సంఘం నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని నామస్మరణతో ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు.శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. నినాదాలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా "జై శ్రీకృష్ణ"నినాదాలతో నంగునూరు మండల కేంద్రం మార్మోగింది.యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు. శ్రీకృష్ణుడి బోధనలు, ఆదర్శాలను ప్రజలు ఆచరించాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ర్యాలీలో నంగునూరు గ్రమ యాదవ సంఘం నాయకులు, సభ్యులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**అమీన్పూర్ సెప్టెంబర్ 4 (జనం సాక్షి):**బీరంగూడ డివిజన్ పరిధిలోని సాయి కృపా కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వినాయక షెడ్డు నిర్మాణానికి శుక్రవారం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు బాలరాజు, మల్లేష్, కృష్ణ, ఉపేందర్ రెడ్డి, చంద్రశేఖర్, దాసు, గోపాల్, జగదీష్, ప్రమోద్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేలో రైతుల సహకారం అవసరం

### నమోదు ఆధారంగానే పంట కొనుగోళ్లు : ఏవో శ్వేతకుమారి

**కొల్చారం, సెప్టెంబర్ 04 (జనం సాక్షి):**కొల్చారం మండలంలోని పైతర క్లస్టర్ పరిధిలోని పైతర, వరిగుంతం, తుక్కాపూర్ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే (డి సి ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ వాలంటీర్లను ఎంపిక చేసినట్లు మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి తెలిపారు.వాలంటీర్లు ప్రతి సర్వే నంబర్‌ను పరిశీలించి ఆయా భూముల్లో సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేయడంతో పాటు పంట ఫొటోను తీసి డీసీఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారని తెలిపారు. వాలంటీర్లు నమోదు చేసిన పంట వివరాల ఆధారంగానే భవిష్యత్తులో పంట కొనుగోళ్లు జరుగుతాయని పేర్కొన్నారు.అందువల్ల రైతులు తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. వాలంటీర్లు సర్వే నంబర్ల వారీగా పంట వివరాలు నమోదు చేసేందుకు వచ్చినప్పుడు రైతులందరూ వారికి సహకరించాలని కోరారు.వాలంటీర్ల వివరాలుపైతర: కుసంగి నాగరాజు -- 9705716423వరిగుంతం: బాలయ్య ల. శేఖర్ -- 9550666724 తుక్కాపూర్: కుమ్మరి అనిల్ కుమార్ -- 8185034553రైతులందరూ డిజిటల్ క్రాప్ సర్వేను సద్వినియోగం చేసుకుని తమ పంట వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని ఏవో శ్వేతకుమారి కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఫ్యాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్



**బెజ్జంకి, సెప్టెంబర్ 4,(జనం సాక్షి):** మండలంలోని గుండారం గ్రామానికి చెందిన ఎలకంటి చంద్రారెడ్డి ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్ పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,గుండారం గ్రామశాఖ అధ్యక్షుడు అమరాజు ప్రశాంత్,పుల్ల పోచయ్య,ఎలకంటి శ్రీనివాస్‌రెడ్డి, కోరుకొప్పుల సంపత్,పరశురామ్,రావుల నర్సయ్య,బెజ్జంకి గ్రామ అధ్యక్షుడు కత్తి రమేష్,జెల్ల ప్రభాకర్,ఇప్కిల్ల ఐలయ్య,ఐలేని మహేందర్‌రెడ్డి,పుర్మ నారాయణరెడ్డి,బోనగం రమేష్,సంగ రమేష్,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**రాజాపూర్, సెప్టెంబర్ 4(జనం సాక్షి):** మండల పరిది ,లోని గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడు కలు అంగరంగ వైభవంగా నిర్వ హించిన యాదవులు. అనం తరం అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ రేవతిఆనంద్ , మాజీ సర్పంచ్ శశికళా రెడ్డి,ఉప సర్పంచ్ యాదయ్య, శ్రీకాంత్ యాదవ్, రాములు గౌడ్,చిత్తనూరి వినోద్ కుమార్,పవన్, సంజీవ్, వినోద్ యాదవ్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు





**తెలకపల్లి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):**మండల కేంద్రంలోనికి చెందిన కొనిగారి సంపత్ నీట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి నాగర్‌కర్నూల్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. శుక్రవారం ఈ సందర్భంగా తమ గ్రామానికి చెందిన విద్యార్థి వైద్య విద్యలో సీటు పొందడంతో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సంపత్‌ను అభినందించారు. అదేవిధంగా, పేద వ్యవసాయ కుటుంబానికి చెందిన పెరుమాళ్ల దాక్షాయిని కూడా నీట్‌లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించింది. నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం క్యాంప్ రాయవరం గ్రామానికి చెందిన దాక్షాయిని మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలలో చదువుకుంది. నీట్‌లో 505 మార్కులు, 83,006 ర్యాంక్ సాధించిన దాక్షాయినికి వరంగల్‌లోని కాళోజి నారాయణరావు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు లభించింది. పేద కుటుంబం నుంచి వచ్చి కష్టపడి వైద్య విద్యలో సీటు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సంపత్, దాక్షాయినిల విజయాలు గ్రామంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ పలువురు అభినందించారు.

## చేర్యాలలో ఘనంగా బండ్ల బోనాల జాతర

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 :** చేర్యాల మండల కేంద్రంలో జరుగుతున్న బండ్ల బోనాలు పండగ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం శ్రీ మహంకాళి మాత ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులతో కలిసి మహంకాళి అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేసి, ప్రసాదం స్వీకరించారు. పండగ సందర్భంగా ఆలయంలోని భక్తులకు ఆశీస్సులు అందించి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బండ్ల బోనాలు పండగ చేర్యాల ప్రాంత ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోందని, ఇలాంటి పండుగల ద్వారా సమాజంలో ఐక్యత, భక్తి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు తమ నియోజకవర్గం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అర్చకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు ఎమ్మెల్యేని సాదరంగా స్వాగతించి, పూజల్లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వికాస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**సిద్దిపేట (జనం సాక్షి)**సిద్దిపేట పట్టణంలోని వికాస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీకి చెందిన చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో పిల్లల సందడి, కోలాహలం కాలనీవాసులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమానికి హాజరైన హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం వికాస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నామని తెలిపారు. మన ప్రాచీన హిందూ పండుగలు, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకుంటూ రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కాలనీ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ చింతగట్టు ఏకశిలా గరుడ ఆంజనేయ స్వామి ఆలయంలో మాన్య సూక్త యజ్ఞ యాగం



కొండపాక, సెప్టెంబర్ 4( జనం సాక్షి)కొండపాక మండలం బందారం నగునూరు మండలం తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి పల్లి గ్రామాల పరిధిలో సుమారుగా 2000 సంవత్సరాల నుండి పూజలు అందుకుంటున్న శ్రీ చింతగట్టు గరుడ ఆంజనేయ ఏకశిలా పై వెలసిన స్వామి వారి క్షేత్రంలో గత రెండు రోజుల నుండి అహో సూపర్ గరుడ మహా మాన్య సూక్తి యజ్ఞం యాగాలలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త మండలి నిర్వాహకులు బెజగం నర్మదా రవీందర్ తెలిపారు. గత రెండు రోజుల నుండి అహో రాత్రి వేద పండితుల మంత్రోత్సరణం మధ్య అగ్నిహోతి కొనసాగుతుందని ఈ కార్యక్రమం సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 12. 06గంటల పూర్ణాహితి తో యజ్ఞయాగం ముగిస్తుందని ఆలయ కమిటీ సభ్యుడు చల్లారం రమేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ ప్రజలు ఆంజనేయ మాల ధరించే నిర్వాహకులు వేద పండితులు తదితరులుపాల్గొన్నారు.

## పండుగలు శాంతియుతంగా జరగాలి

### శేరిలింగంపల్లి డిసిపి శ్రీనివాస్



అమీన్పూర్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) పండుగలు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని శేర్లింగం పల్లి డిసిపి చింతమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణాష్టమి సందర్భంగా బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆవరణలో ఉన్న గోపాలకృష్ణ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం గోశాల గోవులకు మేత వేసి గోశాలలో జరుగుతున్న కార్యక్రమాలను గోషాల అధ్యక్షుడు దామోదర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. గోశాల నిర్వహణను పరిశీలించిన అనంతరం నిర్వాహణ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోశాల సభ్యులు డీసీపీ శ్రీనివాస్, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. గోశాల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్, ఉపాధ్యక్షుడు సుకుదేవ్ జోషి, సభ్యులు కొల్లూరు మల్లేశం, తిరుమల్ రెడ్డి, పరమేశ్వర్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## 1000 రోజుల పాలనపై బైక్ ర్యాలీ



సదాశివపేట సెప్టెంబర్ 4(జనంసాక్షి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 1000 రోజుల పాలన సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆరూర్ గ్రామం నుంచి సుమారు 400 మంది ద్విచక్ర వాహనాలతో ప్రారంభమైన ర్యాలీ మెలిగిరిపేట్, సూరారం, తంగడపల్లి, మద్దికుంట, ఆత్మకూర్, పొట్టిపల్లి, కొల్కూర్, నిజాంపూర్, నందికంది మీదుగా పెద్దాపూర్‌కు చేరుకుంది.ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు గడపగడపకూ అందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, సదాశివపేట బ్లాక్ అధ్యక్షుడు సిద్దప్ప, సేవాదళ్ అధ్యక్షుడు సందీప్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టెంపర్ణికా రెడ్డికి మంత్రి పదవి, వాకిటి శ్రీహరికి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలి

### జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.డి.సలీం



నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 4(జనం సాక్షి): యువతకు ప్రాధాన్యత నిస్తూ నారాయణపేట యువ ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణికరెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని,అలాగే బీసీ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా మంత్రి వాకిటి శ్రీహరికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.డి.సలీం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సలీం మాట్లాడుతూ.కేవలం 30 ఏళ్ల వయసులోనే ఎమ్మెల్యే గా సంచలన విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న డా.పర్ణికా రెడ్డికి మంత్రి పదవి కల్పిస్తే యువత, మహిళలు,కొత్త తరం నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ మరింత ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుందని అన్నా రు.అత్యంత వెనుకబడిన నారాయణపేట జిల్లా నుంచి ఇప్పటికే మంత్రి వాకిటి శ్రీహరి ప్రాతినిధ్యం వహిస్తున్నారని,బడుగు బలహీన వర్గాల నాయకు డిగా ఉన్న ఆయనకు రాష్ట్రంలో గణనీయమైన జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి సము చిత ప్రాధాన్యతనిస్తూ ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వా లని కోరారు. దీనివల్ల బీసీ వర్గాలకు మరింత రాజకీ య ప్రాతినిధ్యం లభించ డంతో పాటు సామాజిక న్యాయానికి బలం చేకూరు తుందనిపేర్కొన్నారు.రాష్ట్రంలో అత్యంత వెనుక బడిన నారాయణపేట జిల్లా అభివృద్ధికోసం ,యువత ఆకాంక్షలు,మహిళలు,బీసీ వర్గాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకునిడా.చిట్టెం.పర్ణికారెడ్డికి మంత్రి పదవి,మంత్రి వాకిటి శ్రీహరికి ఉప ముఖ్య మంత్రి పదవి కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సంక్షేమ పాలనపై కాంగ్రెస్ అధ్వర్యంలో సంబరాలు

### ఆత్మకూర్ కాంగ్రెస్ అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



ఆత్మకూర్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి): 1000 రోజుల కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పాలనపై ఆత్మకూరులో కాంగ్రెస్ అధ్వర్యంలో చెరువు కట్ట నుంచి అమరచింత రోడ్డు నాయకులు కార్యకర్తలు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి యాదవ్, మార్కెట్ యార్డు చైర్మన్ రేహమతుల్లా, మున్సిపల్ చైర్పర్సన్ జి నాగమణి రాజేష్,మండల అధ్యక్షులు నాగేష్, పట్టణ అధ్యక్షులు ఈర్లదిన్నె శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, వడ్లకు బోనస్ ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు, గత పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇండ్లు కూడా ఇవ్వలేదు అని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ నాయకులు కనబడతలేవా అని అన్నారు, మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఆత్మకూరు అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నదని అన్నారు, జూరాల బ్రిడ్జ్ 121 కోట్లు, దయాలసిస్, సెంటర్, 50 పడకల ఆసుపత్రి, సిసి రోడ్లు, మార్కెట్ యార్డ్ నూతన భవనం పనులు కొనసాగుతున్నాయి, తాసిల్దార్ నూతన భవనానికి నిధులు మంజూరు ,ఆత్మకూరు అభివృద్ధికి 15 కోట్లు, నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు, గత 10 సంవత్సర కాలంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆత్మకూరుకి ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దండు శ్రీను, కోట్ల తిరుపతి, సద్దాల తులసి వెంకట రాములు, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు జాంగిర్, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, పట్టణ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

## సీఎం పర్యటనలో మీడియాకు నో ఎంట్రీ.. అధికారుల తీరుపై జర్నలిస్టుల ఆగ్రహం



మద్దూరు సెప్టెంబర్ 4 (జనం సాక్షి):మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం వివిధ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు పర్యటించారు. అయితే సీఎం పర్యటనలోకి ఉమ్మడి మద్దూరు మండలానికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను అధికారులు, స్థానిక నాయకులు అనుమతించకపోవడంపై టీయూడబ్ల్యూజే--ఐజేయూ మద్దూరు మండల అధ్యక్షుడు విజయ్ తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులకు సీఎం పర్యటనలో పాల్గొనే అవకాశం కల్పించకపోవడం బాధాకరమన్నారు. ప్రజాప్రతినిధుల కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించే జర్నలిస్టుల పట్ల అధికారులు, స్థానిక నాయకులు వివక్ష చూపడం సమంజసం కాదన్నారు. జర్నలిస్టుల విషయంలో ఇదే విధమైన వైఖరిని కొనసాగిస్తే భవిష్యత్తులో అధికారులు, నాయకులు నిర్వహించే సమావేశాలకు జర్నలిస్టులు హాజరుకావడం సాధ్యం కాదని విజయ్ హెచ్చరించారు. స్థానిక అధికారులు, నాయకుల వ్యవహారశైలిపై టీయూడబ్ల్యూజే--ఐజేయూ రాష్ట్రస్థాయి నాయకులకు ఫిర్యాదు చేసి, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ ఘటనను జర్నలిస్టులు నాగరాజు, షబీర్, మధుకర్, శ్రీనివాస్ గౌడ్, రాజు, షఫీ, రాఘవేందర్, గోపాల్, రమేష్ గౌడ్, విజయచారి, సంతోష్ నాయక్, వేణుగోపాల్, గంగాధర్, కమ్మద్దీన్ తదితరులు తీవ్రంగా ఖండించారు.

# ప్రజా పాలనలో సంక్షేమ పథకాల జోరు

### శ్రీరంగాపూర్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



శ్రీరంగాపూర్, సెప్టెంబర్ 4: జనం సాక్షిప్రజా పాలన 1000 రోజుల విజయోత్సవాల్లో భాగంగా శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణు ముదిరాజు ఆధ్వర్యంలో కంబ్లాపూర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ, అనంతరం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..గత ప్రభుత్వం 10 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లో చేసి చూపించింది. ఇది ప్రజా పాలన కాదు, ప్రజల గుండెల్లో నిలిచిన స్వర్ణ పాలన అని మండల అధ్యక్షులు విష్ణు ముదిరాజు అన్నారు.ఒతు భరోసా కింద ఎకరాకు రూ. 12,000, రైతు రుణమాఫీ రూ. 2 లక్షలు, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు – ఇవన్నీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం అని జిల్లా సెక్రటరీ శ్రీహరి రాజు పేర్కొన్నారు.ప్రతి పేదవాడి కల నెరవేరేది కాంగ్రెస్ తోనే. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నాం అని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీలు శ్రీహరి రాజు, రాములు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు రామచంద్రయ్య పి , అశోక్ కుమార్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు గుంటి మహదేవ్ సాగర్, భారతి ఎల్లగౌడ్, మద్దిలేటి, యూత్ అధ్యక్షుడు గంగాధర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆత్మకూరులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ



**ఆత్మకూర్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనకు నిరసనగా ఆత్మకూరు మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షురాలు చిట్టెం సుచరిత ఆధ్వర్యంలో చౌరస్తాలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో 420 హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలను, కేసీఆర్ కిట్లను, విద్యార్థులకు స్కూటీలను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత ఎన్నికల హామీ గ్యారంటీ కార్డులను ప్రజలకు వివరించామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ రియాజ్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, బీఆర్ఎస్ విద్యార్థి, యువజన నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

### కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలన పూర్తి



**అమరచింత (జనంసాక్షి) :** శుక్రవారం నాడు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా డిసిసి అధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్, స్పోర్ట్స్ చైర్మన్, శివసేన రెడ్డి ,టీజీ టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచన మేరకు మక్తల్ నియోజకవర్గం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలన 1000 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మండలాలలో నిర్వహించిన భారీ, బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకుతీసుకెళ్తున్నామని అన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేని ఎన్నో పనులను మేము 1000 రోజుల్లో చేసి చూపించామని అన్నారు. ఎవరు పట్టించుకోలేని ధర్మపురం బీటీ రోడ్డు, నందిమల్ల బిటి రోడ్డు, పూర్తి చేయడం జరిగింది. అమరచింత మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించి రోడ్లు, డ్రైనేజీ పనులను వేగవంతంగా కొనసాగుతున్న అని తెలిపారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు. పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ పాలన లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, మక్తల్ నియోజకవర్గం లో బి. ఆర్.ఎస్. మండలం లో గాని ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు రవికాంత్ మార్కెట్ నెంబర్ కమలాకర్ గౌడ్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, మార్కెట్ డైరెక్టర్స్, ఎస్సీ ఎస్టీ, బిసి, మైనారిటీ, సెల్స్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# వెయ్యి రోజుల్లోనే అభివృద్ధి చేసి చూపించాం

**గద్వాల, సెప్టెంబర్ 5( జనం సాక్షి)** గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లోనే చేసి చూపించిందని, అభివృద్ధిని ఓర్వలేకే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ ప్రజా బంగ్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసిందన్నారు.గత పాలకులు పదేళ్లు ప్రజలను మభ్యపెట్టారే తప్ప చేసిందేమీ లేదని, ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, గ్రామాల్లో అంతర్గత రహదారులు, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ప్రధాన రహదారుల సమస్యలను పరిష్కరించామని, ఇది ప్రజల కళ్ల ముందు కనిపిస్తున్న సత్యమని అన్నారు.ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని, అభివృద్ధితోనే వారి నోటికి తాళం వేస్తామని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో డీసీసీ 2 వైస్ ప్రెసిడెంట్లు గట్టు గౌస్, మద్దిలేటి,జనరల్ సెక్రటరీలు శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సంకాపురం రాముడు, మధు నాయుడు,కాకులారం నర్సింహులు,నగేష్,టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి,నరేందర్,ఉప్పల్ తిమ్మారెడ్డి,ఆయా మండల అధ్యక్షులు,ఎర్రవల్లి నర్సిరెడ్డి,లక్ష్మీందర్ రెడ్డి, ఆంజనేయులు,రాజు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మద్దూరులో ఇందిరమ్మ ఇంటికి శ్రీకారం

### ఇంటిని ప్రారంభించిన కలెక్టర్ ప్రియాంక

**మద్దూరు సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిర్మించిన ఇంటిని నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక ప్రారంభించారు. అనంతరం ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అర్హులైన నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. లబ్ధిదారులకు అధికారులు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు




**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 :** శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చేర్యాల బ్రాంచ్‌లో విద్యార్థులతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలతో ఆకట్టుకున్నారు.విద్యార్థులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలు, బాల్య ఘట్టాలు, గోకుల వాతావరణాన్ని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. చిన్నారుల వేషధారణలు, నృత్యాలు, పాటలు మరియు కృష్ణుని లీలలకు సంబంధించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి మాట్లాడుతూ, శ్రీకృష్ణుని జీవితంలోని ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ, స్నేహం వంటి విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల, డీన్, ప్రైమరీ ఇన్చార్జ్, పిపి ఇంచార్జి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా మహంకాళి అమ్మవారి బండ్ల బోనాలు



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04:** ప్రతి సంవత్సరం చేర్యాల పట్టణంలో అత్యంత ఘనంగా నివసించే మహంకాళి అమ్మవారి బండ్ల బోనాలు శుక్రవారం సాయంత్రం కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి సంవత్సరంలాగనే ఈ సారి కూడా ఎద్దుల బండ్లను సుందరమైన అలంకరణతో ముస్తాబు చేసి భారీ ఊరేగింపుగా వచ్చే ఎద్దుల బండ్లను చూసేందుకు చేర్యాల చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు వచ్చి ఎంతో సంతోషంగా తిలకించారు.అనంతరం స్థానిక భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా స్థానిక సిఐ రమేష్ నాయక్, ఎస్సై అపూర్వ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

# పచ్చగుట్టపై ఘనంగా జన్మాష్టమి వేడుకలు



**హవేలీ ఘనాపూర్ మండలం, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** హవేలీ ఘనాపూర్ మండలంలోని శాలిపేట గ్రామ శివారులో ఉన్న పచ్చగుట్టపై శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బొగడ భూపతిపూర్, శాలిపేట గ్రామాల ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంతారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, నాయకులు సతీష్‌రావు, రాధాకిషన్, రాజేశ్వరరావు, పచ్చుంటి లక్ష్మీపతి, గుడాల వినోద్‌కుమార్, కాసాల సంతోష్‌రెడ్డి, బత్తుల పవన్‌కుమార్, చంద్రమోహన్ గౌడ్, గంజి నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ సుంకి రెడ్డి జగదీశ్వర్ రెడ్డి 6వ వర్ధంతి

## డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



**మహబూబ్‌నగర్ అర్బన్ సెప్టెంబర్ 04(జనం సాక్షి ):** మాజీ ఎమ్మెల్సీ, శాసన మండలి సభ్యులు స్వర్గీయ సుంకి రెడ్డి జగదీశ్వర్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జగదీశ్వర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ సుంకి రెడ్డి జగదీశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, స్వర్గీయ సుంకి రెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన అందించిన సేవలు, ప్రజల పట్ల చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్ముల మమత శ్రీనివాస తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి డీసీసీ ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి డీసీసీ జనరల్ సెక్రటరీ సత్తూర్ చంద్రకుమార్ గౌడ్ డీసీసీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ బంగారు మైసమ్మ బోనాలు

**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి చైతన్య నగర్‌లో శ్రీ బంగారు మైసమ్మ దేవత బోనాల మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి నైవేద్యాలు అందించారు. వేడుకలకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి వేర్వేరుగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఇరువురు నాయకులు స్థానిక ప్రజలకు, భక్తులకు బోనాల పండగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, చైతన్య నగర్ ప్రజలు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# తల్పునూరులో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**రేవల్లి, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై సందడి చేశారు. చిన్నికృష్ణుల వేషంలో ఉన్న చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. అనంతరం స్వామివారిని గ్రామంలో గల ప్రధాన వీధులలో భజన కీర్తనలతో ఎంతో ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి సందర్భంగా అలరించిన చిన్నారులు



**నారాయణపేట (జనం సాక్షి):** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వ దినాన్ని గ్రామ గ్రామాన భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చిన్నారులను శ్రీ కృష్ణుని వేషధారణ చేసి అలాగే గొల్ల భామల వేషాదారణలు అలంకరించి కోలాటాలు ఆడుతూ భజనలు చేస్తూ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మురిసిపోయారు. అనంతరం పాల ఉట్లు పగులగొట్టి కేరింతలు కొట్టారు. ఉల్లాసంగా గడిపారు.



# సమస్యల్లో.. సంబరాలా..? : బిజెపి




**పెబ్బేరు సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 వెయ్యి రోజుల పాలనలో భాగంగా, పెబ్బేరు మండలంలో ఏ ఒక్క పని కూడా పూర్తి చేయకుండా ఈ సంబరాలు చేయటం తగదని బిజెపి నాయకులు విమర్శించారు. శుక్రవారం పెబ్బేరు పాత్రికేయ భవనంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,వనపర్తి రోడ్డు నిర్మాణ పనులు జాతీయ రహదారి ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణం, సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు, ఫిషరీస్ కాలేజ్ రోడ్డు, ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సిబ్బంది, పరికరాల కొరత తదితర సమస్యలు ఉన్నప్పటికీ ఏటువంటి అభివృద్ధి పనులు చేయకుండా, మున్సిపల్ ఎన్నికల కు ముందు ఇచ్చిన ప్రొసీడింగ్స్, నిధులు పూర్తి స్థాయిలో మంజూరు చేయకుండా ఈ సంబరాలు చేసుకోవడం సిగ్గు చేటు అని, ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతికుమార్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గౌని హేమా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి రాఘవేంద్ర గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు జిల్లా ॥జ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్రం రమేష్ బాబు, జిల్లా ॥దీజ మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహ నాయుడు, సీనియర్ నేత చింతల రామకృష్ణ యాదవ్, కిసాన్ మోర్చా నాయకులు కసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్, ॥దీజ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# హామీలే తప్పా.. పెన్షన్ల పెంపేది?

## పెన్షన్ల పెంపు కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిరసన



**బెజ్జంకి,సెప్టెంబర్ 4,(జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నా,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆసరా పెన్షన్ల పెంపు హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులు,వితంతువుల ఆసరా పెన్షన్‌ను రూ.4 వేలకు,దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదని నాయకులు విమర్శించారు.కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో అర్హులైన అనేక మంది ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.100 రోజుల్లో పెంచుతామని హామీ ఇచ్చినా ఇంతవరకు అమలు కాలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఒంటరి మహిళలకు సైతం పెన్షన్ ఇస్తామని చెప్పి విస్మరించారని ఆరోపించారు. హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.కార్యక్రమంలో సర్పంచులు బొల్లం శ్రీధర్(పెద్దన్న), ఎర్రవెల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్తా,లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,కచ్చు రాజయ్య,చేలుకల తిరుపతిరెడ్డి,కర్రావుల మల్లేశం, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎలా శేఖర్‌బాబు,ఉపసర్పంచులు దీటి బాలనర్సు, దూమాల మహేష్,వార్డు సభ్యులు తిప్పరపు మహేష్,మాజీ దేవస్థానం చైర్మన్ బండారి రాములు,పట్టణ అధ్యక్షుడు వంగల నరేష్,పెన్షన్ లబ్ధిదారులు పొట్లపెల్లి దుర్గయ్య,బోనగిరి మల్లయ్య,అంతగిరి మల్లయ్య,లచ్చవ్వ,రాజవ్వ పాల్గొన్నారు.

# సర్ ఫేజ్-2పై సమన్వయంతో పనిచేయాలి

## ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్ సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** నర్సాపూర్ నియోజకవర్గంలో నిర్వహించిన సర్ ఫేజ్-2 సమీక్ష సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని శుక్రవారం ఈ సందర్భంగా సర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సర్ కోఆర్డినేటర్ వెన్నెల, నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి, సర్ ఫేజ్-2 ॥జజ కోఆర్డినేటర్, ట్రైనర్ వంశీకృష్ణారెడ్డి హాజరయ్యారు. సర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలను వివరించి, నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. సర్ ఫేజ్-2 ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు బూత్ స్థాయి ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ప్రక్రియను పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆత్మకూరులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ




**ఆత్మకూర్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనకు నిరసనగా ఆత్మకూరు మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షురాలు చిట్టెం సుచరిత ఆధ్వర్యంలో చౌరస్తాలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో 420 హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలను, కేసీఆర్ కిట్లను, విద్యార్థులకు స్కూటీలను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత ఎన్నికల హామీ గ్యారంటీ కార్డులను ప్రజలకు వివరించామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ రియాజ్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, బీఆర్ఎస్ విద్యార్థి, యువజన నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

## కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలన పూర్తి



**అమరచింత (జనంసాక్షి) :** శుక్రవారం నాడు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా డిసిసి అధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్, స్పోర్ట్స్ చైర్మన్, శివసేన రెడ్డి ,టీజీ టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచన మేరకు మక్తల్ నియోజకవర్గం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలన 1000 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మండలాలలో నిర్వహించిన భారీ, బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకుతీసుకెళ్తున్నామని అన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేని ఎన్నో పనులను మేము 1000 రోజుల్లో చేసి చూపించామని అన్నారు. ఎవరు పట్టించుకోలేని ధర్మపురం బీటీ రోడ్డు, నందిమల్ల బిటి రోడ్డు, పూర్తి చేయడం జరిగింది. అమరచింత మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించి రోడ్లు, డ్రైనేజీ పనులను వేగవంతంగా కొనసాగుతున్న అని తెలిపారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు. పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ పాలన లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, మక్తల్ నియోజకవర్గం లో బి. ఆర్.ఎస్. మండలం లో గాని ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు రవికాంత్ మార్కెట్ నెంబర్ కమలాకర్ గౌడ్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, మార్కెట్ డైరెక్టర్స్, ఎస్సీ ఎస్టీ, బిసి, మైనారిటీ, సెల్స్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 7న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మాదిగల సమస్యలపై చర్చించాలి

## ఎమ్మార్పీఎస్ టీఎస్ అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్

**నంగునూరు సెప్టెంబర్ 4(జనం సాక్షి) :** ఈనెల 7న ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో మాదిగలకు జరుగుతున్న అన్యాయాలపై, వారి సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు గళమెత్తాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ డిమాండ్ చేశారు. నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని, మాదిగలపై నిజంగా ప్రేమ ఉంటే ప్రతి రాజకీయ పార్టీ అసెంబ్లీ వేదికగా మాదిగల హక్కుల కోసం మాట్లాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల డిక్లరేషన్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమిని పంపిణీ చేయాలి. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి గ్రామీణ ప్రాంతాలను శుభ్రం చేసిన పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి, వారికి కనీస వేతనం రూ. 25,000 అందించాలి. ఎస్సీలకు కేటాయించిన సంక్షేమ పథకాలు, నిధులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులైన ఎస్సీలకే అందించాలి. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, పల్నాటి రాజు, దేవులపల్లి సురేష్, బాలయ్య, కనకయ్య, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా రెండవ రోజు అహోరాత్రి 'సర్ప సూక్త మహామన్య గరుడ సూక్త యాగం'

**నంగునూరు సెప్టెంబర్ 4( జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లాలోని తిమ్మాయిపల్లి, కొనాయిపల్లి బందరం గ్రామ శివారు సరిహద్దులో వెలసిన ప్రముఖ క్షేత్రం శ్రీ చింతగుట్ట గరుడ అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక క్రతువులు వైభవంగా సాగుతున్నాయి. యాగంలో భాగంగా రెండవ రోజు "అహో రాత్రి సర్ప సూక్త మహామన్య గరుడ సూక్త యాగం" అంగరంగ వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది. ఈ విశేష పూజా కార్యక్రమాలను వేదమూర్తులు బ్రహ్మశ్రీ జంధ్యాల రాజేశ్వర శాస్త్రి , తమ వేద పండితుల బృందంతో కలిసి అత్యంత నిష్ఠతో, శ్రద్ధాభక్తులతో నిర్వహించారు.ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా రవీంద్ర ప్రసాద్ నేతృత్వంలో ఈ యాగ మహోత్సవం ఎంతో క్రమశిక్షణతో, వైభవంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా వేద పండితులు జంధ్యాల రాజేశ్వర శాస్త్రి మరియు ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.ఆధ్యాత్మిక చింతన, లోక కల్యాణం మరియు భక్తుల క్షేమం కోరి ఈ యాగ క్రతువును చేపట్టినట్లు తెలిపారు. భక్తులందరూ ఈ పూజా కార్యక్రమాల లో విశేషంగా పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా వారు కోరారు.



# కూరెళ్ల లో ప్రాథమిక పాఠశాలకు ఎల్ఈడి టీవీ బాహూకరణ

**కోహెడ, సెప్టెంబర్ 03 (జనంసాక్షి ) :** మండలంలోని కూరెళ్ళ ప్రాథమిక పాఠశాలకు కోహెడ గ్రామానికి చెందిన జెల్ల శంకర్ ఎల్ ఈ డి టీవీ ని గురువారం రోజున కోహెడ మండల కేంద్రానికి చెందిన జెల్ల శంకర్ ఇరవై వేల విలువగల టీవీ బహుకరించాడు. అలాగే జెల్ల బాలమల్లు క్యారంబోర్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్ పద్మయ్య మాట్లాడుతూ డిజిటల్ బోధన ద్వారా పిల్లల్లో ప్రత్యేక్ష బోధనతో పాటు నైపుణ్యాల సాధన,ఆహ్లాదకరంగా బోధించవచ్చని తెలిపారు. సర్పంచ్ బండారి లక్ష్మి మాట్లాడుతూ కూరెళ్ల పాఠశాలకు టీవీ బహుకరించినందుకు శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి ,వార్డు సభ్యులు శ్రీనివాస్, బాబు ,సాయికిరణ్,శంకర్ ప్రధానోపాధ్యాయులు డి సత్యానందం ,ఉపాధ్యాయులు జి .రాజమౌళి,బి .శ్రీలత,పి కవిత,బి .సంగీత, సి హెచ్ .దివ్య అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని చరిత్ర ఆచరణీయం రంగంపేటలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు



**కొల్చారం, సెప్టెంబర్ 04(జనం సాక్షి):** జగద్రక్షకుడైన శ్రీకృష్ణుని చరిత్ర ప్రతి ఒక్కరూ ఆచరించదగినదని శ్రీ శతకోప సిద్ధాంత పీఠం, శ్రీ విల్లి పుత్తూరు మనవాల మహా ముని సన్నిధి 23వ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శతకోపముని రామానుజ జి ఆర్ స్వామి అన్నారు. కొల్చారం మండల వ్యాప్తంగా శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. మండలంలోని రంగంపేట గ్రామంలో ఉన్న శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం మంజీరా నది నుంచి పవిత్ర జలాలను ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం పంచామృతాలు, మంజీరా జలాలతో స్వామివారికి శ్రీ శ్రీ శ్రీ శతకోపముని రామానుజ జి ఆర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరము శ్రీ రంగనాయక స్వామి, ఆల్వార్ ఆచార్యులకు తిరుమంజనం నిర్వహించారు. శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత చతుర్భుజ కృష్ణుడికి నవ కలశ స్థాపన చేసిప్రత్యేక తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామివారిని సుందరంగా అలంకరించి శ్రీకృష్ణ అష్టోత్తర శతనామార్చన చేపట్టారు.

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక సేవలు**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులతో ఉట్లోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ, దీపోత్సవం, ఉంజల్ సేవ, ఏకాంత సేవ వంటి పలుఆ ధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జి ఆర్ స్వామి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలు మానవాళికి ఎంతో విలువైన సందేశాన్ని అందిస్తాయని తెలిపారు. వేడుకల సందర్భంగా ఆలయ ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. భజనలు, కీర్తనలు, శ్రీకృష్ణ నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముచింతల్ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి శిష్య బృందం, ఆలయ భజన మండలి సభ్యులు, ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు, రంగంపేట గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.